


ఇది సినిమా కథ కావడం మూలాన పాఠకులకు నా విన్నపమేమంటే—ముగింపు చెప్పొద్దని. ఇలా అన్నందుకు నేను బి. ఆర్. చోప్రాకుకానీ, బీరేన్‌నాగుకుకానీ ఏదో అవుతానని దురభిప్రాయం లోపడక తెలుగు వ్యక్తిగా గుర్తించమని కూడా నా మనవి. ఇంతకీ కథ ప్రారంభం బెట్టేదనిన.....

"గురూ— ప్రమాదం" శంకర్రావు ఆయాసంతో రొప్పుకుంటూ వచ్చి కుర్చీలో చితికిల బడిపోయాడు. ఎప్పు డెప్పుడా అని ఎదురు చూస్తున్న నల్లి టకీమని అతని శరీరంమీద చురక వేసింది.

"ప్రమాదమంటూ వచ్చి—ఆ కుర్చీలో కూర్చుని మరింత ప్రమాదం తెచ్చుకుంటావేం?" అన్నాడు గోపాలం, లేచి కుర్చీలో నల్లికోసం వెదుకుతూన్న శంకర్రావుని చూసి.

"దీనికేంలే గురూ— ఇప్పు డింతకంటే పెద్ద ప్రమాద మొచ్చింది. విశ్వనాథం గోడ ఎక్కి దూకుతున్నాడు. పిచ్చెక్కిందో ఏమో తెలీదు. నిచ్చెనేసుకుని గోడెక్కడం — ఆవళంగా ఒక్కసారి ఉరకడం......పలకరిస్తే అన్నాడూ—" శంకర్రావు ఒక్క నిముషం ఒగుర్పుతో ఆగేడు.

"ఏమన్నాడు?" గోపాలం చిత్రంగా చూస్తూ అడిగాడు.

"ఉండవోయ్—అప్పుడే కంగారు పడతావు. ఇంకాస్సేపు ప్రాక్టీసు చేశాక — ఇంటిమించి దూకుతాను అన్నాడు. ఇంటిమించి దూకితే ఇంకేమన్నా ఉందా?"

"చిత్రంగా ఉందే" గోపాలం ఓ సారి ఆశ్చర్య పోయాడు.

"ఒరేయ్ అన్నయ్యా — ఈ కవరు నిన్న సాయంత్రం వచ్చిందిరా" చెల్లెలు ఉత్తరం గోపాలం చేతి కిచ్చి వెళ్ళిపోయింది.

గోపాలం కవరందుకున్నాడు. అది ఎక్స్‌ప్రెస్ డెలివరీలో వచ్చిన కవరు. కవరుమీద దస్తూరీ ముత్యాలకోవలాఉంది. గోపాలం త్వరగా — జాగ్రత్తగా ఆ కవరు మూత తెరిచి, ఉత్తరం బైటకు తీశాడు. నీలంరంగు కాగితంమీద ఎర్రసిరాతో అందంగా రాయబడిన ఉత్తరం అది. గోపాలం చదువుకోవడం ప్రారంభించాడు.

ఇతరుల ఉత్తరాలు చదవడం చాలా తప్పని బాగా తెలిసిన వాళ్ళలో శంకర్రావొకడు. అయినా అతను ఇతరుల ఉత్తరాలు చదువుతూనే ఉంటాడు. కానీ— ఈవేళ అతనెందుకో ఆ ఉత్తరంకేసి కన్నెత్తయినా చూడలేదు. అదే మంచిదయింది. లేకపోతే ఇద్దరూ మూర్ఛపోయి ఉండేవారు.

ఉత్తరం సగంలో ఉండగానే గోపాలం కళ్ళు తేలవేయడం ప్రారంభించి — ఉత్తరం పూర్తయే దాకా ఆగి— "నే మూర్ఛ పోతున్నారోయ్" అని చెప్పి మూర్ఛపోయాడు.

హఠాత్తుగా సంభవించిన అనుకోని ఈ ప్రమాదానికి శంకర్రావు నిశ్చేష్టుడై, "మరో ప్రమాదం' అనుకున్నాడు.

ఎవరూ తన్ని మూర్ఛ తేర్చక పోయేసరికి— విసుగెత్తి గోపాలం తనంతట తనే లేచాడు. లేచి— "ఇది నిజమేనంటావా?" అన్నాడు.

"ఏది— నువ్వు మూర్ఛ పోవడమా— నిజం కాకపోవచ్చు."

"ఛా— అది కాదురా— ఈ ఉత్తరంలోని విషయం"

"ఏదీ చూడనీ—" శంకర్రావుత్తరం చూసి— "ఓరి నీ—ఇదా— బ్రహ్మంగాడు రాశాడ్రా. ఇందులో అంత మూర్ఛపోవలసిన విషయాలేం రాస్తాడు."

"పూర్తిగా చదివి ఏడ్వవోయ్" గోపాలం ఏడుపు మొహం పెట్టాడు. శంకర్రావు గడగడా ఉత్తరాన్ని చదివేశాడు. గోపాలం అతనికేసే పరీక్షగా చూస్తున్నాడు. ఉత్తరం పూర్తి చేస్తూనే శంకర్రావు విరుచుకుని పడిపోయాడు. పడగానే తగిలిన దెబ్బలకి వెంటనే మూర్ఛ తేరాడు.

"కంగ్రాట్యులేషన్సురా—మ్యూజిక్ డైరెక్టరూ" అన్నాడు.

గోపాలం ముఖం ఇంతింతై, అంతంతై కోనేటి చాంతాడంతైంది. "అయితే అందులోని విషయాలు నిజమే నంటావురా—"

"నిజమా అని మెల్లిగా అడుగుతున్నావూ— పచ్చి నిజం. అందులోనూ బ్రహ్మంగాడు రాశాడంటే ఇంకా సందేహముందీ— పదపద— ముందీ విషయాన్ని మన మిత్రులందరికీ చెప్పి

ఓ పార్టీ ఏర్పాటు చేయించాలి. అంతకంటే ముందు నువ్వు నాకో పార్టీ చెయ్యాలి."

గోపాలం డ్రెస్సైనా మార్చుకోకుండా శంకర్రావు ననుసరించాడు......

తలుపుమీద టకటకమని శబ్దం వినిపించింది.

"ఎవరది?" ప్రకాశం గర్జించాడు. మంచి సమయంలో డిస్టర్బెన్స్. తలుపు తీసేసరికి—గోపాలమూ, శంకర్రావూను.

"మీరట్రా—రండి—రండి— ఎవరో అనుకున్నా."

గోపాలం ప్రకాశాన్ని పరీక్షగా చూశాడు. క్రాఫింగ్ చెదిరిపోయింది. షరాయీ, లాల్చీ వేసుకున్నాడు. బల్లనిండా తెల్ల కాగితాలు.

"ఏమిటీ—కవిత్వం రాస్తున్నావా?" గోపాలం విషయాన్ని గ్రహించేశాడు.

ప్రకాశం భావ యుక్తంగా చిరునవ్వు నవ్వి, "అవున్రా" అన్నాడు.

గోపాలం టేబుల్ దగ్గర కెళ్ళి చూశాడు. దానిమీద సగం రాయబడిన గేయం ఒకటుంది.

విహంగాలతో కలిసి ఎగిరి పోదమా
కురంగాలతో కలిసి పరుగు లెడుదమా
తరంగాల సంగీతము నాలకించుదమా
అంతరంగా లానందాబ్ధి ఓలలాడగా......

అనుకోకుండానే గోపాలం రాగయుక్తంగా పాడేశాడు.

"గురూ—మీ ట్యూను అద్భుతం!" అవకాశం రాగానే శంకర్రావు గోపాలాన్ని పొగిడేశాడు. పొంగిపోయిన గోపాలం—"గేయం బాగుందిరా—పద కాఫీ తాగుదాం" అన్నాడు. కాఫీ అనగానే ప్రకాశం మాటాడకుండా చెప్పులు తొడుక్కున్నాడు.

దారిలో గోపాలం అడిగాడు. "ఇంతకీ ఏమిటి విశేషం? హఠాత్తుగా కవిత్వంలో పడ్డావ్!"

"ఆ! విశేష మేముందిలే—ఇది చూస్తే నీకే తెలుస్తుంది." ప్రకాశం జేబులోంచి కవరు తీశాడు. గోపాలం కుతూహలంగా దాని వంక చూశాడు.

కవరులోంచి నీలి రంగు కాగితం, దానిమీద ఎర్ర సిరా అక్షరాలు.

"బాప్‌రే బాప్!" శంక్రర్రావు గోపాలం చేతుల మీద మూర్ఛపోయాడు.

"ఛా—అస్తమానూ మూర్ఛ పోవడం స్టైలనుకున్నావేంటి—లే!" మిత్రుణ్ణి మందలించాడు గోపాలం. ముఖం మాడ్చుకుని మూర్ఛ తేరాడు శంకర్రావు.

అంతా చదివి—"నిజమే నంటావా?" అన్నాడు గోపాలం.

"నిజం కాదనుకోడం వలన మన కొచ్చిన లాభ మేమిటి? నిజమనుకున్నందువల్ల మన కొచ్చిన నష్టమేమిటి?" ప్రకాశం షావుకారు ఇంట్లో అద్దె కుంటున్నాడు.

ఈ "థీరీ" గోపాలానికి నచ్చింది. "నాకూ ఇలాంటిదే ఓ ఉత్తరం వచ్చింది— తెలుసా?" అన్నాడు. ప్రకాశం—"ఏమిటీ?" అన్నాడు.

"గురూ! కాఫీ హోటలు వచ్చింది" శంకర్రావు గుర్తు చేశాడు.

ముగ్గురూ కాఫీ హోటల్లో ప్రవేశించారు.

హోటలు చాలా సందడిగా ఉంది. మనుషులకన్నా ఈగలే ఎక్కువున్నా—వాటి రొదకంటే మనుషుల రొదే ఎక్కువగా ఉంది. "కాఫీ ఒకటీయ్—రోస్టు పెసరా ఒకటీయ్—పచ్చి మిరపకాయల దోసె ఒకటీయ్—కాఫీ స్ట్రాంగుగా—టీ లైటుగా—మొత్తం మూడు దోసీ—" ఆగకుండా కేకలు వినిపిస్తున్నాయ్. చుయ్‌మనే పెనం చప్పుళ్ళు, తయారయిందన్నందుకు సూచనగా అట్లకాడతో పెనంమీద చప్పుళ్ళూ—......

ఇన్ని చప్పుళ్ళని ఛేదించుకుని వినిపిస్తున్న సుందరం కంఠస్వరం గోపాలాన్ని చకితుణ్ణి చేసింది.

సుందరం ఎప్పుడూ అతిగా మాట్లాడడు. చిన్నగా మాట్లాడుతూ, ముక్తసరిగా ఉంటాడు. స్నేహితులంతా "డల్ డాగ్" అంటూండటం కద్దు.

"ఏమిటి సుందరం అంత హుషారుగా మాట్లాడుతున్నాడు" గోపాలం తన ఆశ్చర్యాన్ని ప్రకాశం దగ్గర వ్యక్తపరిచాడు.

ఆ మాత్రానికే శంకర్రావు ఓసారి సుందరం దగ్గర కెళ్ళొచ్చేసి— "గురూ, వాడు విస్లేస్తున్నాడు కూడా!" అన్నాడు.

"ఈవేళ చాలా విశేషమైన రోజు!" అన్నాడు గోపాలం.

ఈలోగా శంకర్రావు ఖాళీ సీట్లు వెదికి—తనో సీట్లో కూర్చుని—"గురూ! ఇక్కడ ఖాళీ ఉంది—రండి!" అంటూ చప్పట్లు కొట్టాడు. అంతే కూర్చున్నారు.

"ఏం కావాలిసార్?"

గోపాలం, ప్రకాశం ఇడ్లీలు చెప్పారు. శంకర్రావు మాత్రం "ఇదిగో — ఇలా చూడు. పెసరట్ చెప్పు. మరీ అంత రోస్టుగా ఉండ కూడదు. పచ్చి మిరపకాయలూ, అల్లం సమపాళ్ళలో తూచినట్లు పడాలి. ఒకటి రెండుల్లిపాయలు కూడా తగిలించమను. గట్టి చట్నీ తీసుకురా సుమా!" అన్నాడు.


అంతా విని—"పెసరా ఒహటీయ్" అంటూ అరిచాడు సర్వరు. శంకర్రావు తెల్లమొహం వేశాడు.

సుందరం బిల్లు తీసుకుని కౌంటర్ దగ్గర కెళ్తున్నాడు. గోపాలం చప్పట్లు కొట్టాడు. సుందరం వెనక్కు చూసి—"హల్లో" అంటూ త్వర త్వరగా గోపాలం దగ్గర కొచ్చాడు. అతని మిత్ర బృందం కూడా అతని వెనకే వచ్చారు.

"వ్హాట్—పొద్దున్నే హోటల్‌వాడి ఋణం తీర్చడానికంతా వచ్చేశావే" అన్నాడు సుందరం.

శంకర్రావు చెప్పింది నిజమే. సుందరం నిజంగానే విస్లేస్తున్నా డనుకుని గోపాలం ఓసారి

47 వ పేజీ చూడండి



నవ్వులాటకో రాసుకున్నవాటిని వదిలేద్దాం. పోతే కాస్త విలువగల రచనగా ఎంచాలంటే మాత్రం అది వాస్తవాలకు ప్రతిబింబంగా ఉండాలి. మనలో మనకే తెలీకుండా దాగివున్న లోపాలనీ— సాంఘిక దురాచారాలనీ అర్థంచేసుకుని సర్దుకోటానికి ప్రయత్నించగలం. అతి సంకుచితమైన మన అంతరంగాలను విశాలం చేసుకోగలం. హద్దులలో ఇమిడిపోయిన మేధాశక్తిని పెంపొందించుకోగలం— చదువరికి ఉపయోగపడని రచన రచనకాదు. పుస్తకం అనేది చదివేసి దాచుకోటానికి కాదు. చదివినదాన్నుంచి మనం కొంత గ్రహించగలగాలి. కొంత ఆచరించగలగాలి. కనీసం అప్పుడప్పుడూ గుర్తుకైనా తెచ్చుకోగలగాలి. అంతేగాని .... వెర్రిగా చదువుతూన్నంతసేపూ వూహాలోకాల్లో విహరింపజేసి — జీవితాలకు సుదూరంగా తీసుకుపోయి అతిశయాలు చిత్రించి మభ్యపెట్టి— ఏవేవో ఆనందాలు కల్పించి ఆశపెట్టి — చదువరి సమస్యలకు ఏవిధంగానూ సంబంధంలేకుండా రచన సాగిస్తే ఫలితం ఏమిటి ? కమ్మటి సారాయిలో మునిగిపోయిన స్వప్నావస్థకీ దీనికీ భేదంలేదు— తెలివి వచ్చాక వేదనే మిగులు ! కథానాయకుడికి లాటరీలో లక్ష రూపాయలు వచ్చాయనీ—పెద్ద మేడా, చిన్న కారూ కొన్నాడనీ— సినిమాస్టార్‌ల వెంట ఝుమ్మని తిరుగుతున్నాడనీ కథ రాస్తే— పర్యవసానం ఏమిటి ? పోనీలే పాపం వాడు సుఖపడుతున్నాడని సంతోషిస్తామా ? అయ్యో ! ఆ లక్ష రూపాయలూ మనకే ఎందుకు రాలేదూ ? అని చాటుచాటుగా ఏడ్చుకుంటాం — అప్పటినుంచీ లాటరీ కట్టటం కూడా మొదలుపెడతాం. అలా కాకుండా కథానాయకుడు లాటరీలు కట్టి సర్వనాశనమై పోయాడనీ చివరికి పశ్చాత్తాపంతో ఆ దురలవాటు తప్పించుకోగలిగాడనీ రాస్తే దాని వల్ల చాలా ప్రయోజనం ఉంది.''

''మొదటి కథ మాత్రం అబద్ధం ఎందుకైంది ? లాటరీలో ఎవరో ఒకరు గెలవాలి కదండీ ? వాడే మన కాకథానాయకు డెందుకు కాకూడదు ?''

''కావచ్చు. కాని, వాడి చరిత్ర చిత్రించటం వల్ల ఉపయోగం లేదు. పైగా నష్టం కూడాను, ఒక వ్యక్తికి లాటరీలో లక్ష రూపాయలు వచ్చాయీ అంటే వాడు మినహా లక్షమందీ దౌర్భాగ్యులే. గెల్చినవాడు ఒక్కడు ! పోయినవారు లక్షమంది. ఇక్కడ— ఈ పరిస్థితిలో ఎవరి కథ చెప్పదగింది ? ఎవ్వరి కథ చెప్పడంవల్ల ప్రయోజనం ఉంది ? రచన చదువరిని తీర్చిదిద్దాలి. చదువరి, రచన అనే అద్దంలో తన లోపాలు చూసుకుని దిద్దుకోగలగాలి—పుస్తకం మనిషికి మార్గదర్శకం కావాలంటే జీవితాలూ, వాటి సమస్యలూ చిత్రించక తప్పదు.''

''పాఠకుల రెస్పాన్స్ ఇలా తల్లక్రిందులుగా ఉండటానికి కారణం ఏమిటంటారు ?''

''జబ్బు పోగొట్టి ఆరోగ్యంగా ఉంచుతాయని తెలిసినా మందుబిళ్లలంటే ఎవరికీ నచ్చవండీ ! జ్వరంలో ఉండి కూడా చాక్‌లెట్లూ, బిస్కట్లూ తినాలనే గోల చేస్తుంటాం, తియ్యగా ఉంటాయి కాబట్టి. ఇది మన బలహీనత. ఏం చేస్తాం ?''

''జ్వరమే లేనివాళ్లు కూడా మందుబిళ్లలెందుకు తినాలి. చెప్పండి ?''

''ప్రతి మనిషికీ మానసికమైన జ్వరం— అంటే ఏవో లోపాలు ఉంటాయి. సంపూర్ణ మానవత్వం ఏ వ్యక్తికీ సిద్ధించదనే నా అభిప్రాయం.'' (ఇంకా వుంది)

---

నవ్వాడు. సుందరం విట్టేసినందుకు. ఇంత బతుకూ బతికి, సుందరం విట్టుకి నవ్వవలసి వచ్చిందే అని అతని మనస్సు బాధ పడింది. అయినా విధి బలీయం. ఏక్షణంలో ఎవరు ఏం చేయాలో ఎవరికి తెలుసు ?

గోపాలం సుందరాన్ని కూర్చోమని సైగ చేశాడు.

సుందరానికనుభవ పూర్వకంగా తెలుసు. అలా కూర్చోమంటే బిల్లు గోపాలమే ఇచ్చేస్తాడని. సుందరం మిత్రబృందం కూర్చుందుకు చోటు లేక—''వస్తామోయ్'' అని వెళ్ళిపోయారు సుందరం మాటాడకుండా కూర్చుని—

''ఈ హోటల్నేమనాలోయ్—పారడైజు ఆఫ్ వెర్రెయ్యపాలెం అనాలా?'' అంటూ మరో విట్టేశాడు. అది విట్టు కాదనుకుని నవ్వరేమోనని భయం వేసి తనే ముందుగా గట్టిగా నవ్వేశాడు.

ఈసారి శంకర్రావు కూడా నవ్వాడు (ఇందాక నవ్వలేదు)

''నవ్వుతావేం? పారడైజుకాదు. హెల్లే అనుకో. మిల్టన్ ఏమన్నాడు? స్వర్గంలో బానిసత్వంకంటే నరకంలో రాచరికమే మేలన్నాడు. అహ్హహ్హా— ఏమంటావ్?''

సుందరం విట్లేస్తుంటే అది విట్టవునో కాదో ఆలోచించి మరీ నవ్వవలసొస్తోంది. సుందరం మీద గౌరవంకొద్దీ గోపాలం నవ్వుతున్నాడు దాంతో సుందరం మరీ రెచ్చిపోతున్నాడు.

''కొంచం చట్నీ తీసుకురా!'' అన్నాడు శంకర్రావు

''ఏమిటి విశేషం. ఈవేళ చాలా హుషారుగా ఉన్నావ్?'' ఉండబట్టలేక అడిగేశాడు గోపాలం.

''మైడియర్ ఫ్రెండ్స్— ఇలాంటి విషయాలు స్వయంగా చెప్పకూడదు. ఇది చూస్తే మీకే తెలుస్తుంది'' మాట్టాడానికి విట్లు దొరక్క అవస్థ పడుతూ జేబులోంచి కవరు తీశాడు సుందరం

ఏదో అనుమానం ఎచ్చిన శంకర్రావు మూర్ఛ

## స్టంటు సినిమా కథ

19 వ పేజీ తరువాయి

పోబోయి, ఇందాకటి మిత్రుడి మందలింపు గుర్తురాగా, మానేశాడు.

కవరులోంచి నీలిరంగు కాగితం— దానిమీద ఎర్రసిరా అక్షరాలు ......

నది ఒడ్డున ప్రశాంతంగా ఉంది. సుందరం మదిలో హుషారులాగ కెరటా లెగి రెగిరి పడుతున్నాయ్. ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ ప్రకాశం పెన్ తీశాడు.

''ఒక్క నిముషం మాటాడించకండి —ఇన్‌స్పిరేషన్ వస్తోంది'' అన్నాడు ప్రకాశం. అంతా నిశబ్దం వహించారు.

దభీమన్న చప్పుడుతో అక్కడి ప్రశాంత వాతావరణంలో సంచలనం కలిగింది. వెనక్కు తిరిగి చూసేసరికి విశ్వనాథం. ఇందాకా శంకర్రావు చెప్పిన మాటలు గుర్తు కొచ్చాయి గోపాలానికి. ఉండరా —ఇంకాస్సేపువుంటే ఇంటిమీంచి దూకుతాన్నాట్ట ఎందుకో?

''ఒరేయ్ విశ్వనాథం—ఏమిట్రా అది ఏక్కణ్ణించి వూడి పడ్డావ్'' ప్రకాశం పలకరించాడు మిత్రున్ని చూస్తూనే పరుగెత్తు కొచ్చాడు విశ్వనాథం. ''చెట్టుమీంచిరా!''

''అదేమిటి— చెట్టుమీంచి దూకడమెందుకూ! నేరేడు పళ్ళకోసంగానీ చెట్టెక్కా వేమిటి?'' అడిగాడు ప్రకాశం

విశ్వనాథం తన ధోణిలో తనున్నాడు ''ప్రాక్టీస్ బాగానే ఉంది. ఇప్పుడు నేను చెట్టుమీంచి అవలీలగా దూకేయగలను.''

''ఎందుకురా ప్రాక్టీసు. చెట్లమీంచి దూకవలసినంత కర్మేం పట్టిందిరా నీకు?''

''కర్మ కాదురా వెర్రి వాయనా—అదృష్టం. నిన్ను దూకమంటా—దూకగలవా?—నాకు మాత్రం అంత సులువుగా వచ్చిందనుకున్నావా —ప్రొద్దుట్నించి ప్రాక్టీస్ చెస్తూంటే ఇప్పటికి చెట్టు మీంచి దూకులున్నాను ముందు గోడమీంచి ప్రాక్టీసు చేశా.''

ప్రకాశాని కిదేం అర్థం కాలేదు. ''ఏమిట్రా అది ఎందుకా ప్రాక్టీస్ నీకేమన్నా మతిపోలేదు గదా!''

సమయానికేం గుర్తు రాక సుందరం విట్ వేయలేదు.

''నే నింకీ ఊళ్లో ఉండబోవడం లేదోయ్— మద్రాసుకి మకాం మార్చేస్తున్నా—''

''అందుకని చెట్లు దూకుతున్నావా?''

''అదా నీ అనుమానం—'' విశ్వనాథం జేబులోకి చెయ్యి పోనిచ్చాడు. ''గురూ! విడి క్కాడా' శంకర్రావు నసుగుతూండగా విశ్వనాథం జేబులోంచో కవరు బైటికి తీశాడు.

అంతా ఆశ్చర్యంగా చూశారు.

కవరులోంచి నీలం రంగు కాగితం. ఎర్ర సిరా అక్షరాలు.

ఓసారి గొంతు సవరించుకుని విశ్వనాథం చదవడం మొదలెట్టేడు.

ప్రియమిత్రుడు విశ్వనాథానికి బ్రహ్మం వ్రాయునది. నాకు మొన్న లాటరీలో ఫస్ట్ ప్రైజ వచ్చింది రెండు లక్ష లొచ్చాయి. ఈ డబ్బు వేం చేయాలా అని ఆలోచించాను. సినిమా తీయాలనిపించింది.

మనమంతా చిన్నప్పట్నుంచీ స్నేహితులం. కళాకారులం. కాని, మనలోని కళ అభివృద్ధి చెందేదెలా? లోకానికి తెలిసేదెలా? అందుకే మన ఊరివాళ్ళతో సినిమా తీయాలని నిశ్చయించుకున్నాను.

నువ్వు చిన్నప్పట్నుంచీ గొప్ప నటుడివి. నీలో వృద్ధిలోకి రావలసిన, నటుడి కుండవలసిన లక్షణాలు చాలా ఉన్నాయ్ నా పిక్చర్‌లో నిన్ను హీరోగా బుక్ చేస్తున్నాను నువ్వు కాదనవనే నమ్మకం


మీ కృ పి యే దే శా ని కి సౌ భా గ్యం
మీ పొ దు పే ర క్ష ణ ని ధి కి మ దు ప



శాండిల్‌వుడ్ ఆయిల్, సౌందర్యపోషకద్రవ్యములతో కూడిన
పరిమళ
శాండల్ టాల్కం పౌడరు


• మంచిగంధపు సువాసనలను వెదజల్లును.
• మృదువుగనుండి, చల్లదనమునిచ్చును.
• మొటిమలు, మచ్చలు పోగొట్టును.
• పాలీవతైన బాటిలులో పాక్ చేయబడినది.
మట్టుపల్లి గోపాలకృష్ణమూర్తి, బి. కాం;





కుటుంబం
అంతటికీ
ఉపకరించే
సముచితమైన
సబ్బు

మార్గో సబ్బు


అతి నాజూకుగా, రమ్యమైన వాసనలిచ్చే ఈ సబ్బు స్త్రీలకు, పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేపనూనెతో తయారుచేసి, సుగంధ పరిమళాలతో మేళవించబడిన ఈ సబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నె దెతేవడంలో ప్రసిద్ధికెక్కినది.

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా - 29

దక్షిణ ఇండియా ఆఫీసు 5/149, బ్రాడ్వే, మద్రాసు—1


# స్టంటు సినిమా కథ

నా కుంది సోమవారం 1 వ తేదీన నేను మనూరు వస్తాను ఊళ్లో పెద్ద లెవ్వరికీ ఈ విషయం తెలియ నీకు. మన మిత్రుల్లోనే రహస్యంగా ఉంచేయ్.

ఒకటి మాత్రం గుర్తుంచుకో. నేను తీయ బోయేది స్టంటు చిత్రం. స్టంటు హీరోకి కావలిసిన లక్షణాలన్నీ అలవర్చుకో. బాగా స్టంటు చిత్రాలు చూసే నీకి విషయం వేరే నట్టే చెప్పక్కర లేదు.

పిక్చర్ ఫెయిలౌతుందని నాకేం భయం లేదు. లాటరీలో వచ్చిన డబ్బు కదా!

నీ ప్రియమిత్రుడు
బ్రహ్మం.

"అంటే— ఆ పిక్చర్లో మనం హీరో అన్న మాట !" అన్నాడు విశ్వనాథం.

"నేను మ్యూజిక్ డైరెక్టర్ని" అన్నాడు గోపాలం.

"నేను సాంగ్సూ— డైలాగ్సూ రాస్తున్నా" అన్నాడు ప్రకాశం.

"నేను కమేడియన్ని" అన్నాడు సుందరం.

విశ్వనాథం అందరివంకా ఓసారి ఆశ్చర్యంగా చూసి— మనమంతా ఒక ట్రూపులో వాళ్ళ మన్న మాట. అయితే అంతా కలిసి పనిచేయాలి" అన్నా డుషారుగా.

"నేను......నేను......" శంకర్రావుకి మాటలు తడబడ్డాయి. అంతల్లనే తనేమి కాదనేమాట గుర్తుకొచ్చి అవమానం కమ్ముకోగా త్వర త్వరగా అడుగు లేసుకుంటూ వెళ్ళిపోతుంటే గోపాలం పిలిచాడు.

"నేను నిన్ను సింగర్‌గా బుక్ చేసి—హీరో పాట లన్నీ నీకే ఇస్తాను. వెళ్ళిపోకురా!" అంటూ పిలిచాడు. శంకర్రావు వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు.

అంతా ఎవరి ఉషారులో వారున్నారేమో— ఎవరూ ఏం బాధ పడలేదు.

"కానీ విశ్వనాథం! నేనొకటి చెప్తున్నా విను. కేవలం చెట్లు దూకినంత మాత్రాన స్టంటు హీరోవికావు. కాస్త మొహంలో ఫీలింగ్సూ అవీ చూపించాలి. అంటే యాక్షనుండాలన్నమాట" అన్నాడు ప్రకాశం.

"స్టంటు హీరోక్కూడా యాక్షన్ కావాలా? ఈ సంగతి నాకు తెలీదే—" విశ్వనాథం ఓసారి ఆశ్చర్యపోయాడు. "నాకు యాక్షన్ కూడా వచ్చు. కానీ, స్టంటు పిక్చర్లో యాక్షన్ అవసరం లేదేమో అనుకున్నానంతే!"

నీకు యాక్షన్ వచ్చినా—ట్రైనింగుండాలి. బొత్తిగా అనుభవం లేదుకదా—అంచేత అనుభవశాలు రెవరైనా ఉంటే కలుసుకుని వాళ్ళ దగ్గిర సలహాలు తీసుకోవాలి!"

"నువ్వు చెప్పింది బాగానే ఉంది మనూళ్లో —రైనా ఉన్నారా అలాంటి వాళ్ళు"

"శకేం—నా ఎరికలో ఇద్దరున్నారు" అన్నాడు సుందరం. "ఒకావిడ సినిమాలో కూడా వేసింది. రెండో ఆయన నాటకాల్లో పెద్ద పేరున్నవాడు. నా కాయన పేరు తెలీదుకానీ—అంతా ఆయన్ని రావణాసురు డంటారు."

"మనూళ్లో సినిమాల్లో యాక్టు చేసిన ఆడవాళ్ళున్నారా—ఎవరావిడ?" విశ్వనాథం కుతూహలంగా అడిగాడు.

"ఆవిడ నాకూ తెలుసు" అన్నాడు గోపాలం. "ఎక్స్ట్రా వేషాలు వేసినా అందరు ఎక్స్ట్రాల వంటిదికాదు. ఎక్స్ట్రారాజం అన్నమాట. సీతారామ కల్యాణంలో అహల్య వేషం వేసింది. శ్రీరామచంద్రుడి కాళ్ళు తగలగానే రాయి అహల్యగా మారిపోతుంది చూశావూ? అక్కడన్నమాట. ఆవిడకా పిక్చర్లో డైలాగులు కూడా ఉన్నాయి. "శ్రీరామచంద్రా! ధన్యోస్మి!" అంటుంది. అప్పు డెంత బాగా నటించిందనుకున్నావ్. ఎన్నేళ్లో రాయిలా పడుండి—హఠాత్తుగా మనిషి నయ్యేననే ఆనందం ఆ కళ్ళల్లో స్పష్టంగా కన్పించింది. అదే సమయంలో శ్రీరామచంద్రునిమీద భక్తి తాత్పర్యాలు కూడా ఆ కళ్ళల్లో కన్పించాయి. అయితే దురదృష్టవశాత్తూ—ఆమె యాక్షన్ నెవరూ గుర్తించలేదు. ఆ పిక్చర్ మొత్తానికి ఆవిడ యాక్షన్ నాకు నచ్చింది."

"ఐతే తక్షణం ఆవిణ్ణి కలుసుకోవాలి" అన్నాడు విశ్వనాథం.

"మరి రెండో ఆయన విషయం" అన్నాడు సుందరం.

"వన్ బై వన్. ముందిది కానీండి. లేడీస్ ఫస్ట్" అన్నాడు విశ్వనాథం.

మిత్రులంతా బయల్దేరారు. సందు మలుపు తిరుగుతుంటే శంకర్రావు కలిశాడు. ఉషారుగా నవ్వి—"నేనూ బుక్కయ్యాను విలన్ పార్టు విచ్చాడు" అన్నాడు.

"వెరీగ్లాడ్!" అన్నాడు గోపాలం.

"ఇప్పు డెక్కడికోయ్. బయల్దేరారు."


"సీతారామ కళ్యాణం ఫేమ్—అహల్య గారింటికి"


అహల్య ఇల్లు మామూలుగా చిన్న పెంకుటిల్లే. ఐనా ఊళ్లో ఉన్న అందమైన పెంకుటిళ్ళలో అదొకటి.

"ఏమండీ—అహల్యగారున్నారా?" కమేడియన్ ప్రతి విషయంలోనూ చొరవగా ఉండాలిట. సుందరం ఈ సత్యాన్నే అక్షరాలా పాటిస్తున్నాడు.

"ఎవరూ?" అంటూ ఒక పాతికేళ్ళ యువతి వచ్చింది. విశ్వనాథం ఆమెను పరీక్షగా చూశాడు. ఆమే అహల్యయ్యుండవొచ్చు. ముఖం చాలా అందంగా ఉంది. ఆకర్షణీయమైన బట్టలు కట్టుకుంది. అబ్బా! ఎక్స్ట్రాల క్కూడా ఇంత అంద ముండాలా అనిపించిందతనికి.

(సశేషం)






(గత సంచిక తరువాయి)

"వేము మీతో మాట్లాడాలని వచ్చాం" అన్నాడు ప్రకాశం.

ఆమె చిత్రంగా వాళ్ళవంక చూసింది. "నాతోటి మాటాడతారా? ఏం మాటాడతారు?"

"మా ఫ్రెండొకడు పిక్చర్ తీస్తున్నాడు...."

మాట మధ్యలో ఆపి—"రండి—కూర్చోండి" అందామె. అంతా అక్కడున్న కుర్చీల్లో కూర్చు కూర్చున్నాము. "ఇప్పుడు చెప్పండి!" అందామె. ప్రకాశం మొదలు పెట్టాడు.

"మా స్నేహితు డొకడు పిక్చర్ తీస్తున్నాడు. అందులో వీడు—మిస్టర్ విశ్వనాథం హీరోగా బుక్కయ్యాడు." అహల్య విశ్వనాథాన్ని క్రీగంట చూసింది. విశ్వనాథం ఓసారి క్రాపింగ్ సర్దుకున్నాడు.

"వీడు మిస్టర్ సుందరం—కమేడియన్" సుందరం వెకిలిగా నవ్వాడు.

"వీడు మిస్టర్ శంకర్రావ్. విలన్" శంకర్రావు ఏదో ఆలోచిస్తూ ఎటో చూస్తున్నాడు.

"వీడు మిస్టర్ గోపాలం. మ్యూజిక్ డైరెక్టర్. నేను మిస్టర్ ప్రకాశం. పాటలూ—మాటలు రాస్తున్నాను—ఇదీ మా పరిచయం....."

"ఇంతకీ మీరేమంటారు?" అందావిడ.

"మీకు సినిమాల్లో కాస్తో కూస్తో అనుభవం ఉంది. మా కదిలేదు. మీబోటి అనుభవ శాలులదగ్గిర తెలుసుకోవలసిన విషయాలు చాలా ఉంటాయని నా నమ్మకం. అందుకే మీ దగ్గర కొచ్చాము. మీ అనుభవాలు మాకు చెప్తారని ఆశిస్తున్నాను"

"ఆమె విసుగ్గా చూసింది. "నే నెన్నో పిక్చర్లో యాక్టు చెయ్యలేదు. నా అనుభవం ఏం ఎక్కువని. అయినా అవి మీకు చెప్పడంవల్ల నాకేం ప్రయోజనం."

"మీకూ ప్రయోజనం ఉంది. మీ అనుభవాలన్నీ రాసుకుని—అహల్యగా నా అనుభవాలనే హెడ్డిగుతో మీ జీవిత చరిత్ర రాసి—మీ ఫోటోతో సహా పత్రికలకి పంపి మీవంటి ఆదర్శ నటీమణులింకా ఎంతోమంది తెర మరుగున ఉండిపోయారనీ, అటువంటి వారిని వెలుగులోకి తీసుకు రాడానికంతా కంకణం కట్టుకోవాలనీ ఉద్బోధిస్తాను. దాంతో పెద్ద సంచలనం రేగుతుంది. అందుకే.."

"సరే— అయితే రాసుకోండి చెప్తాను. కానీ ఎలా మొదలు పెట్టమంటారు?"

"మీకా శ్రమ అవసరంలేదు. నే నడిగే ప్రశ్నలకి జవాబులు చెప్పండి. చాలు"

"సరే అడగండి చెప్తాను"

"మీ స్వగ్రామం ఇదేనా?"

"ఇదే!"

"మీ తల్లి దండ్రుల పేర్లు?"

"తల్లి వెంకమ్మ— తండ్రి రామయ్య"

"సుమారుగా మీరు పుట్టిన సంవత్సరం?'

"1945"

"అంటే మీ వయస్సిప్పుడు 18 ఏళ్ళన్నమాట!" సుందరం తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు.

"ఒక్క నిముషం వూరుకోరా!" అన్నాడు ప్రకాశం.

"మీ అసలు పేరు"

"సుబ్బమ్మ"

"మీరు పేరెపుడు మార్చుకున్నారు?"

"మొదట సినిమాలో నటించడానికి వెళ్ళినపుడు డైరెక్టరు గారా పేరు బాగోలేదని తీసేసి, 'తార' అని పెట్టారు. అహల్య కారక్టరు వేశాక నాకా పేరు నచ్చింది. అప్పట్నించి అహల్యగా పేరు మార్చుకున్నాను."

"సరే— మీకు చిన్నప్పట్నించి నాటకాలంటే ఇష్టమా? మీరు సినిమాల్లో ఎలా ప్రవేశించిందీ చెప్పగలరా?"

"నాకు చిన్నప్పట్నించి నాటకాలంటే చాలా ఇష్టం. హైస్కూల్లో ఆడపిల్లల నాటకాల్లో ఎప్పుడూ నాకే ఫస్టు ప్రైజు వచ్చేది. నా నటన సామాన్యమైంది కాదనీ ముందు ముందో మహా నటినై పోతాననీ హిందీ మేస్టారంటూండేవారు. ఓసారి మద్రాసు వెళ్ళాను. అక్కడ మాపిన్నిగారున్నారు. మా బాబాయి స్నేహితు డొకాయన ఫిలిం డైరెక్టరుట. ఓసారి మా ఇంటి కొచ్చి నన్ను చూశాడు. మా బాబాయితో ఏం మాట్లాడాడో ఏమో కానీ— "అమ్మాయ్— నువ్వు సినిమాల్లో వేషం వేస్తావా?" అని అడిగాడు. నాకు

# స్వంతం సినిమాకథ

చాలా సంతోషం కలిగింది. వేస్తానన్నాను. ఆ డైరెక్టరు చాలా మంచివాడు. అందాకా ఖాళీ లేదని — అప్పుడు తను డైరెక్టు చేస్తున్న సీతా రామ కళ్యాణంలో అహల్య కారక్టరిచ్చాడు. చిన్న పోర్షనైనా బాగా చేశావని అంతా మెచ్చుకున్నారు. మొదటరోజు మేకప్‌లో రాముని ముందు నించుని మాట్లాడుతుంటే నాకు చచ్చే సిగ్గయింది. పైగా అందరి దృష్టులూ నామీదేగదా—కెమేరామన్ కూడా నాకేసే కెమేరా పెట్టాడు. ఐనా డైలాగులు చెప్పే సమయానికి నేనా పాత్రలో లీనమైపోయాను. పరిసరాలు మర్చిపోయాను. మనసు నిండా శ్రీరామచంద్రుడే నిండిపోయాడు. ముందు ముందు వృద్ధిలోకి వచ్చే సూచనలు చాలా ఉన్నాయన్నాడు డైరెక్టరుగారు."

"మీ చిత్రాలేమన్నా తయారీలో ఉన్నాయా?"

"ఆ! ఉన్నాయి. లవకుశ చిత్రంలో ప్రజలు కరువు కాటకాలతో బాధ పడుతూంటారు. అందులో నేనూ ఉన్నాను. తరువాత భేతాళమాయలో కొంతమంది చెలికత్తెలతో రాజకుమారి దేవాలయానికి వెళ్తుంది. రాజకుమారుని చూడాలని చాల మంది జనం వస్తారు. ఆ జనంలో నేనూ ఉన్నాను."

"మీరు నటిస్తున్న సాంఘిక చిత్రాలేం లేవా?"

"లేకేం ఉన్నాయి. చదువుకున్న అబ్బాయిలు చిత్రంలో డ్రామా వేస్తారు. అందులో డ్రామా చూడ్డాని కొచ్చిన ప్రేక్షకుల్లో నేను ఫ్రంట్ రోలో కూర్చున్నాను. విధి లీలలులో హీరోయిన్ పక్క నాట్యం చేసే నలుగురిలో ఒకరిగా ఇది కొంచెం పెద్ద పోర్షన్—పాటలో నాకూ కొంచెం పాట ఉంది. "చెలి ఎవరినో తలచింది" అంటే నేను ముందు కొచ్చి "తలచిందీ" అంటాను. మళ్ళీ ఏదో పిక్చర్లో యాక్టు చెయ్యవలసిందిగా విన్ననే డైరెక్టర్‌గారు లెటర్ రాసేడు. ఇది కొంచెం పెద్ద పోర్షనే. మరణశయ్యమీద హీరో చెల్లెలుగా నటిస్తున్నాను."

" —కంగ్రాట్యులేషన్స్—మీకు చాలా శ్రమ ఇచ్చినట్లున్నాం—వస్తామండి" అన్నాడు ప్రకాశం. అంతా లేచారు. "ఇందులో శ్రమకేముంది — కాఫీ ఐనా తీసుకోకుండా వెళ్ళిపోతున్నా" రందామె.

అంతా మాటాడకుండా బయల్దేరారు. "ఒక్క మాట— ఏమైనా వీలుంటే నాక్కూడా అవకాశ మిప్పించమని మీ స్నేహితుడితో చెప్పండి."

"తప్పకుండానూ!" అన్నాడు ప్రకాశం. అంతా బైట కొచ్చేశారు.

"ఇక్కడికొచ్చి తెలుసుకుని ఏడ్చిం దేముంది. అంతా ఆవిడ డబ్బా తప్పితే" అన్నాడు సుందరం. "ఏమో అనుకున్నాను. కేవలం ఎక్స్‌ట్రారా ఈవిడ" అన్నాడు విశ్వనాథం.

"మనిషి బ్యూటిగానే ఉంది మరి!" అన్నాడు గోపాలం.

"తదుపరి కర్తవ్యం" అన్నాడు శంకర్రావు.

"నాటకాల రావుగారింటికి......."

నాటకాలరావు గారిది పెద్ద డాబా ఇల్లు. చూడ్డానికి స్టైలుగా ఉంటుంది. ఏధరుగు మీద కూర్చునున్నా డాయన కుర్చీలో— చుట్ట కాలుస్తూ—

" నమస్కారమండీ ! " శంకర్రావాయనకి నమస్కారం పెట్టాడు. కాబోయే విలన్‌గదా మరి.......

"ఎవరు మీరు?" ఆయన హుందాగా రావణాసురుడిలా నవ్వుతూ అడిగాడు. "మీతో పనుండి వచ్చామండి. యువ నటులం. మీ సలహాలకోసం...."

ఆయన కళ్ళల్లో గర్వం వెలిగి మాయమైంది. "రండి— లోపలికి"— రావణాసురుడి డైలాగులు.

అంతా లోపల కుర్చీల్లో కూర్చున్నారు. ప్రకాశం తన మొదటి ప్రశ్నని అడిగాడు: "మీరు రావణాసురుడి పాత్రను చాలా బాగా పోషిస్తారని విన్నాను. విన్నానేగాని చూసిన భాగ్యం నాక్కలగలేదు. అంచే తనే అడగవలసివస్తోంది. మిగతా రావణాసురుళ్ళకీ, మీకూ తేడా ఏమిటో చెప్పగలరా?"

"నేను అసలు సిసలైన రావణాసురుణ్ణి. మిగతా వాళ్ళంతా నటులు మాత్రమే అదే వాళ్ళకీ నాకూ తేడా. నేను రావణాసురుడిగా యాక్టు చేస్తుంటే— సీత వేషం వేసినావిడ ముగ్ధురాలై నన్ను ప్రేమించింది. ఆవిణ్ణే పెళ్లి చేసుకున్నా కూడా—"

---

పాత పుస్తకాల షాపులో ఒకతను తెగ వెతుకుతున్నాడు. ఏమిటయ్యా? అంటే నేను పోయిన యుద్ధకాలంలో రాసిన వంటలు పుస్తకం అన్నాడు. ఎందుకూ అంటే నాకు రెండో పెళ్లి అయిందన్నాడు.

పి. రాజేశ్వరరావు (మద్రాసు)

---

"మదరిండియా తరవాత నర్గిస్—సునీల్ దత్తును ప్రేమించినట్లు" విశ్వనాథం ఆయన్ని సినిమా యాక్టర్స్‌తో కంపేర్ చేశాడు.

అంతలోనే ఆయన రౌద్రాకారం దాల్చాడు. కళ్ళు ఎర్రబడ్డాయి. ఎల్లాగో తమాయించుకుని అన్నాడు.

"నాకు సినిమా వేషధారులంటే చాలా కోపం. వాళ్ళ సంగతి నా దగ్గర చెప్పి, నాకు కోపం తెప్పించకండి. ఇంతకీ మీరు......"

"నటుడి కుండవలసిన లక్షణాలు తెలుసుకోవాలని వచ్చాం" మాట మధ్యలో ఆపి, అయనిలా అన్నాడు.

"చెప్తా వినండి—అయినా నటన తెలుసుకుంటే వచ్చేదికాదు. అది పుట్టుకతో రావాలి. అలా అని సాధన చేస్తే రాదని నే ననడం లేదు. తప్పకుండా వస్తుంది. అందుకే చెప్తున్నా విన్నండి. నటించేప్పుడు మీరు నటిస్తున్నామనుకోకూడదు. ఆ పాత్రలో మీరు లీనమైపోవాలి"

తన పాత్రలో లీనమైన అహల్య గుర్తు కొచ్చింది సుందరానికి.

"తరువాత మీరు చుట్టు పక్కల దృష్టి ఉంచకూడదు. ఎదురుగా ప్రేక్షకులు చూస్తున్నారనీ........"

"వాళ్ళలో అహల్యలాంటి ప్రేక్షకుల వేషంలో ఎక్స్‌ట్రా లుంటారని" అనుకున్నాడు గోపాలం.

"మన మిప్పుడు ఇరవయ్యో శతాబ్దంలో ఉన్నామని మర్చిపోవాలి. ఆ పాత్రతోపాటు ఆ కాలానికి వెళ్ళిపోవాలి. ఇవన్నీ అలవర్చుకొన్నవాడే ఎవడైనా నటుడయ్యేది."

ప్రకాశం చప్పట్లు కొట్టాడు. "చాలా బాగా చెప్పారండీ—మీరు చెప్పిన లక్షణాలన్నీ అలవర్చుకుంటే మేము మీలా గొప్ప నటులం కావచ్చు."

"చెప్పడాని కేముంది. చాలా సులభం. కాని ఇది ఆ చరణలో పెట్టడం కష్టం. అలా పెట్టిన నాడు నాకే మీరు పాఠాలు చెప్తారు" అన్నా డాయన.

"బాగుందండీ—రావణాసురుడిగా మీ అనుభవాలు చెప్తారా?"

"అనుభవాల కేముంది? ఇందాకా చెప్పినట్లు అప్పుడు నేను మామూలు నాటకాల రావును. లంకాధీశ్వరుణ్ణి. నా చుట్టూ ఏముందో నాకు తెలీదు. సీతా వ్యామోహం—శివభక్తి, ఇవే నాకు తెలిసినవి. ఆ నాలుగ్గంటలూ నా కొళ్ళు తెలీదు."

"చాలా సంతోషమండీ—ఇంతకీ మీరు ఇతర వేషా లేవయినా వేశారా? లేక......" ఇంకా మాట పూర్తి కాకుండానే ఆయన "ఆయ్" అని గర్జించాడు.

నిజంగా రావణాసురుడే కాబోలు ననుకుని— భూమి కంపించింది.

"ఒకటేం ఖర్మ—లక్ష వేషాలు వేశాను. రావణాసురుడంటే నాకు నచ్చిన పాత్ర అంతే. తెలిసిందా" ప్రతీ పదాన్ని ఒత్తి ఒత్తి పలుకుతూ అన్నా డాయన.

రావణాసురుడి ముందు దేవతల్లా, మిత్రులంతా తలలూపారు. ప్రకాశం మాత్రం నారదుడిలా నవ్వుతూ, తను రావణాసురుడి పార్టీయే నన్నట్టూ, "అవునండి—నచ్చిన పాత్రంటూ ఉండడం ఉత్తమ నటుల లక్షణం—" అనాడు ప్రకాశం.

నాటకాల రావు నవ్వి—"ఇంతకీ మీరేదైనా నాటకం వేస్తున్నారా" అన్నాడు.

"అబ్బే లేదండీ—మా స్నేహితు డొకడు సినిమా తీస్తున్నాడు. అందులో మమ్మల్నందర్నీ నటించమనీ—సినిమా ఫెయిలైనా పరవాలేదనీ బతిమాల్తున్నాడు. మేమూ నటించగలంగానీ, అనుభవంలేదు. మీలాంటి అనుభవశాలుర దగ్గర నటనంటే ఏమిటో తెలుసుకోవాలని వచ్చాం—" అన్నాడు ప్రకాశం.

హతోస్మి. రావణాసురుడిముందు నారాయణ అనడ మెంతో నాటకాల రావుముందు సినిమా పేరెత్తడ మంతే. నారదుడు "నారాయణ" అన్నాడు రావణాసురుడికి ఆగ్రహం ముంచెత్తు కొచ్చింది.

"ఇంతకీ మీరు సినిమా నటులు కాబోతున్నారా? అయితే నా దగ్గర కెందు కొచ్చారు? సినిమా నటులకి నటన అక్కర్లేదు. విగ్రహపుష్టి ఉంటే చాలు. తెలిసిందా—వెళ్ళండి!"

"అది కాదండీ—" ప్రకాశం ఏదో చెప్పబోయాడు.

నాటకాలరావు రావణాసురుడిలా గర్జించాడు. "దయయుంచి వెళ్ళండి! ఇంక నేను మీకేమీ చెప్పను!"

అంతా లేచి బైట కొచ్చేశారు. తలుపేసిన చప్పుడు చాలా దూరం వినిపించింది.

42 వ పేజీ చూడండి

# నా డైరీలో...

"మా చెల్లాయి ఈమధ్యేదో కథ రాసిం దండీ!" అన్నారాయన చెల్లెలికేసి చూస్తూ.

"ఆహా! అలాగా? ఎప్పుడూ? ఏ పత్రిక లోనూ? మళ్లా ఏమైనా రాస్తున్నారా?" అన్నాను కుతూహలంగా.

"అమ్మో! అది రాసినందుకే కుళ్లి కుళ్లి ఏడుస్తున్నానండీ—మళ్లానా?"

"అదేం?" అన్నాను ఆశ్చర్యంగా చూస్తూ.

"ఆ కథలో, ముగింపులో కథానాయకి తన వ్యక్తిత్వం నిలుపుకోవటంకోసం నాయకుణ్ణి తిరస్కరిస్తుందండీ! అలా రాయటం పెద్ద పొర పాటైంది. వాళ్ల లెక్చరరొకాయన దీన్ని వేరేగా పిల్చి సన్న సన్నగా చివాట్లెట్టి ...."

"ఎందుకూ? ఏమనీ?" అర్థంకాక అడిగాను నేను.

"ఇప్పట్నుంచి నీ ఊహ వింత పెడసరంగా తిరగటం ఏమిటి? అలా పురుషుణ్ణి కించ పరుస్తూ కథ రాయటంలో నీ ఉద్దేశ్యం ఏమిటి? చిన్నపిల్లవి అలా పిచ్చి పిచ్చి వేషా లెయ్యకు. అయినా శ్రద్ధగా చదువుకోవాల్సిన వయస్సులో నీకీ కథలూ, నాటకాలూ ఎందుకూ అంటూ ఓగంట తల వాచేలా ...."

"ఎంత చిత్రంగా ఉందండీ? మరి మీరేం తూటుగా జవాబివ్వలా?"

"అమ్మో! నోరే విప్పలేకపోతే జవాబు కూడానా? అందులోనూ ఘాటుగానా? మా లైఫంతా వాళ్ల చేతుల్లోనే ఉంటోంది కదండీ!"

"నిజమే! ఆవేశపడి ప్రయోజన మేముంది లెండి. కుక్కకాటుకి చెప్పుదెబ్బలా మరేదో ఎత్తు ఎత్తాలి. ఈసారి పెన్ నేమ్‌తో ఆయనమీదో కథ రాయండి" అన్నాను నవ్వుతూ.

"మరి వస్తామండీ! చాలాసేపు కూర్చుని మిమ్మల్ని శ్రమపెట్టాం.

"ఎంతమాట! మీ ఫేమిలీతో గడిపిన ఈ పావు గంటా చాలా సంతోషంగా ఉందండీ!"— లోపలికి వెళ్లాను — రెండు నిమ్మకాయలు కోసి కాస్త పంచదార వేసి షర్బత్ చేసి ....(నేను చేస్తే షర్బత్ బాగ వుందంటారు మావారు) అతిథులకు యిచ్చాను.

"ఎందుకండీ మీ కింత శ్రమ? మీరు తీరిగ్గా కూర్చుని మాట్లాడారు. అదే మాకు తృప్తిగా ఉంది." అంటూ నా శ్రమకి వారంతా నొచ్చుకున్నారు. నా ఓపికను ప్రశంసించారు కూడా.

"ప్లీజ్! మీ ఆటో .... కావాలండీ!" అంది పుస్తకం అందిస్తూ కథ రాసి బాధపడుతూన్న అమ్మాయి.

"అబ్బే! నా ఆటో ఏమిటండీ?" అన్నాను అయిష్టంగా.

"జస్ట్. మీ రైటింగ్ చూసినప్పుడు ఈసమయం గుర్తు వస్తుంది కదండీ!"

ఏదో బుద్ధి పుట్టినట్టు రాసి పుస్తకం తిరిగి యిచ్చాను. పరస్పరం వీడ్కోలు చెప్పుకొని తలు పులు వేసుకుంటూంటే — "అమ్మా! నేను ఆడు కుంటానే!" అన్నాడు నానిగాడు — టైం చూశాను. మూడున్నరా!

"సరేలే! వెళ్లు!" అంటూ అంటూ వాణ్ణి పక్కింటివారి పిల్లల దగ్గరికి సాగనంపి కాస్త బద్ధకంగా ఉంటే పాప పక్కలో పడుకున్నాను. ఏదో పుస్తకం తిరగవేస్తూ — పుస్తకం వెళ్లి నేల మీద పడింది. నేను కాస్త నిద్రలోకి జారిపో యాను. తుళ్లిపడి లేచి టైం చూస్తే నాలుగూ పది! "అమ్మో! ఏందారి?" కంగారు కంగా రుగా లేచాను. ఆవురావురుమంటూ వచ్చే ఆ పెద్ద మనిషి కేదో చిరుతిండి (టిఫెన్) చెయ్యకపోతే ఓ దారుణమైన, సుదీర్ఘమైన, ఉపన్యాసం వినాల్సి వస్తుంది కిమ్మనకుండా. పచ్చిమిరప ముక్కలూ, పోపు సామానూ, గోధుమరవ్వా తయారుచేసి స్టౌ అంటించబోయాను. నీతో మాట్లాడ నన్నట్టు మొరాయించింది — కోపం ముంచుకొచ్చింది. ఓ డజను అగ్గిపుల్లలూ, ఓ అర్ధశేరు కిరస నాయిలూ తగలేసి — ఆ ప్రయత్నం విరమించుకుని విటూర్చాను. "స్టౌ బాగుచేయించండీ! బొత్తిగా తిప్పలు పెడుతోంది" అని గొగోలపెట్టనిరోజు లేదు. కాని ......

(సశేషం)

---

# స్టంటు సినిమా కథ

18 వ పేజీ తరువాయి

"నాటకాల్లో కూడా ఇలాగే యాక్టు చేస్తాడు కాబోలు" అన్నాడు గోపాలం—"ఆయన సంగతి కేంలేగాని— గురూ! మనం చిన్న రిహార్సల్ వెయ్యాలి" అన్నాడు శంకర్రావు.

"సరే—అయితే అంతా భోజనాలు చేసొద్దాం. ఈలోగా ఏదైనా మంచి ఐడియా తడుతుందేమో చూస్తా—అప్పు డంతా కలిసి కాలవగట్టుకి పోదాం" అన్నాడు ప్రకాశం.

"సరే—నా కాకలిగా ఉంది కూడా" అన్నాడు సుందరం.

కమేడియన్ తిండి విషయూ లెక్కువగా మాట్లాడాలని సుందరం అభిప్రాయం. అనేక తెలుగు సినిమాలు చూసిన అనంతరం అతనికి కలిగిన అభిప్రాయం ఇది.

*　　*　　*

మిట్ట మధ్యాహ్నం పన్నెండు గంటలకి అంతా కాలవ గట్టుమీద సమావేశ మయ్యారు. తన కొచ్చిన ఐడియాని ప్రకాశం ఇలా చెప్పడం మొద లెట్టాడు. "మనం యాక్టు చెయ్య బోయేది స్టంట్ ఫిల్ములో కాబట్టి వినండి. శంకర్రావు దొంగల నాయకుడు. ప్రస్తుతానికి లేకపోయినా కొంతమంది అనుచరులుంటారన్నమాట. హీరో యిన్ ఇక్కడ విహారాని కొస్తుంది. పాట కూడా ఉంది. దూరానఉన్న ప్రియుణ్ణి పిలు స్తూన్నట్టు పాడుతుంది....."

"సరే—బీస్ సాల్ బాద్‌లోది కాపీ కొడతా" నన్నాడు గోపాలం.

"ఉండు. నన్ను పూర్తిగా చెప్పనీ—పాటలో మ్యూజిక్ జరుగుతూంటే దొంగల నాయకుడు అనుచరులతో గుర్రంమీద రావడం చూపించడం సస్పెన్సన్నమాట. ఈ సన్నివేశమంతా అడివిలో జరుగుతుంది."

"ఒక్క సందేహం—ఇంతకీ హీరోయిన్ అడివి లోకి విహారాని కెందు కొచ్చింది—" అన్నాడు సుందరం.

"స్టంట్ పిక్చర్లో హీరోయిన్లడివిలోకే వెళ్తా రు. లేకపోతే కథే లేదు. ఇలాంటి ప్రశ్నల్నే చచ్చు ప్రశ్న లంటారు. అసలు స్టంట్ పిక్చర్లని చూసి ఆనందించడమేగాని— సంభవమేనా—అసంభవమా అని ఆలోచించకూడదు. అందుకే స్టంటు పిక్చర్ల కాన్వాసుకి డైరెక్టరు పేరు రాయరు. అంతే కాదు. చూసి ఆనందించండని కూడా రాస్తారు" తనకు తెలిసిన విధంగా స్టంటు పిక్చరంటే ఏంటో చెప్పి మళ్ళీ మొదలెట్టాడు ప్రకాశం.

"పాట పూర్తవగానే దొంగల నాయకు డొచ్చి— హీరోయిన్నీ—చెలికత్తెల్నీ దోచుకుందుకు ప్రయ త్నిస్తాడు దూరానఉన్న కమేడియనిది చూసి భయ పడిపోయి హీరో దగ్గరికి పరుగెడ్తాడు. పాట ఎక్కణ్ణుంచి వస్తోందా అని హీరో వెదుకుతూం టాడు. అతను కమేడియన్ దగ్గర్నుంచి విషయం విని దొంగల నాయకుడి దగ్గరకు పరుగెడ్తాడు. ముందు అనుచరులంతా చస్తారు. కొంతమందిని కమేడియన్ కూడా విట్టీగా చంపుతాడు. ఇది చూసి దొంగల నాయకుడు చెట్టెక్కేస్తాడు. హీరో కూడా చెట్టెక్కుతాడు. ఇద్దరికీ చెట్లమీద స్టంటు. ఇదో స్పెషల్ ఎట్రాక్షన్. ఫస్ట్ టైమ్ కనుక దొంగల నాయకు డెలాగో తప్పించుకుని పారిపోతాడు. హీరోయిన్ హీరోని ప్రేమిస్తుంది. ఇదీ సన్నివేశం" అన్నాడు ప్రకాశం. "చాలా బాగుం దిరా!" అన్నాడు విశ్వనాథం.

"మరి హీరోయిన్!" అన్నాడు శంకర్రావు.

"అందాకా నేను—" అన్నాడు ప్రకాశం. "నువ్వయితే—మాలో భావాలు కలగొద్దూ" అన్నాడు శంకర్రావు. "కలగనప్పుడు నువ్వు నటు డివే కావు" అన్నాడు ప్రకాశం చిన్నగా చిన్నబుచ్చు కొని. "సరే రిహార్స లెక్కడ!" అన్నాడు సుందరం.

"ఇక్కడైతే బాగుండదు. తోటలోకే పోతే బాగుంటుంది."

అంతా తోటలోకి పోయారు. తను ఎప్పుడో రాసిన పాటని తీశాడు ప్రకాశం—గోపాలాని కిచ్చాడు. "రెడీ—స్టార్ట్!" అన్నాడు ప్రకాశం. ప్రకాశం ముందుగా "చెలులారా—ఎంత బాగుందీ వన విహారం" అన్నాడు గోపాలం. "పాట పాడ బోతున్నా నోరు కదుపుతూండు" అన్నాడు.

ప్రకాశం నోరు కదప సాగాడు. "ప్రియ వేగ కనరావా—నిను చూడ మనసాయె—" బీస్‌సాల్ బాద్ పాట వరసలో పాడుతూ, మధ్య మధ్యన నోటి మద్దెలా, ఈలలతో మ్యూజిక్ ఇస్తూ, అద్భుతంగా పాడుతున్నాడు గోపాలం. శంకర్రావో సైకిలు తీసుకుని గుర్రంమీద స్వారి చేస్తున్న ట్లుగా తొక్కుతూ, మనిషి కొంచం కుదుపు నటిస్తూ వచ్చేశాడు. "రక్షించండి—రక్షించండి" అంటూ ప్రకాశం అరిచాడు. "ఇంకా పాట పూర్త వలేదురా" అన్నాడు గోపాలం. ప్రకాశం కేకేట్టే సరికే విశ్వనాథం పరుగెత్తుకుంటూ వచ్చాడు

"నేను చెప్పకుండా వెళ్ళకూడదు" అంటూ సుందరం వెనకాల పరుగెత్తాడు. అన్నీ కన్ను మూసి కన్ను తెరిచేటంతలో ఒకసారిగా జరిగిపోయాయి.

"రక్షించండి—" అన్న కేకలు విని తోట కాపలావాడు పరుగెత్తుకుంటూ వచ్చాడు. అత వొచ్చేసరికి శంకర్రావూ, విశ్వనాథమూ కొట్టుకుంటున్నారు.

"ఏం జరిగింది బాబయ్యా—ఏమిటిది" అన్నాడు వాడాశ్చర్యపోయి.

రిహార్సల్‌కి ఫుల్‌స్టాప్ పడింది. దెబ్బలాడుకోడం మానేసి శంకర్రావూ, విశ్వనాథమూ నవ్వసాగారు. పాపం వాడికేంకిదేం అర్థం కాలేదు. "ఈ చదువుకున్నోళ్ళతో ఇంతేనండి. ఎందుకు కొట్టుకుంటారో తెలీదు. ఎందుకు నవ్వుతారో తెలీదు."

"మేమేం కొట్టుకోవడం లేదురా—ఇదంతా నాటకం" అన్నాడు విశ్వనాథం.

"నాటకమా—అయితే నేనూ చూస్తాను. నాకు నాటకాలంటే ఎంతో ఇష్టం బాబూ!"

"నువ్వు చూస్తే మాకు సిగ్గేస్తుందిరా—నువ్వు చూడకూడదు" అన్నాడు విశ్వనాథం. "ఆ—స్టేజ్ ఫియరుంటే యాక్షన్‌కి పనికిరారు" అన్నాడు ప్రకాశం.

విశ్వనాథానికి పౌరుషం వచ్చింది—"సరే—మళ్ళీ ప్రారంభిద్దాం" తోటమాలి సమక్షంలో మళ్ళీ రిహార్సల్సు ప్రారంభమయాయి.

* * *

ఇంటికి రాగానే అరుగుమీద నవ్వుతూ నించున్నాడు గోపాలం తమ్ముడు రాజారావు. "అరే ఎప్పు డొచ్చావ్‌రోయ్!"

"మధ్యాహ్నం వచ్చా నన్నయ్యా—నువ్వెక్కడికో వెళ్ళేవని చెప్పిందమ్మ. ఏంటి గిరాకీ"—గోపాలం తమ్ముడు పట్నంలో పరీక్షలు వ్రాసి మధ్యాహ్నమే వచ్చాడు.

"నువ్వు నమ్ముతానంటే చెప్తాను. మన బ్రహ్మం సినిమా తీస్తున్నాడు. తెలుసా?"

"ఏమిటీ—బ్రహ్మం సినిమా తీస్తున్నాడా? వచ్చేటప్పుడు నాతో మాట మాత్రంగానైనా అనలేదే?" ఆశ్చర్యంగా అన్నాడు రాజారావు.

"బ్రహ్మం నీక్కనిపించాడా? ఎప్పుడు కనిపించాడు. ఎలా కన్పించాడు. ఎలా ఉన్నాడు. లాటరీలో రెండు లక్షలు కొట్టాట్టగా!"

"నిన్న సాయంత్రం ట్రయినెక్కుతూంటే కన్పించాడు. లాటరీలో రెండు లక్ష లొచ్చాయని చెప్పాడు. ఒకటో తేదీన మనూ రొచ్చేస్తున్నానని కూడా చెప్పాడు. మరి—సినిమా సంగతేమీ నాతో చెప్పలేదే?"

"వూరికే అన్నాన్లే—రెండు లక్ష లొచ్చాయంటే సినిమా తీస్తాడేమో నన్పించింది. బ్రహ్మం వచ్చేదాకా అసలు విషయ మెవరికీ చెప్పడం మంచిది కాదనే ఉద్దేశంతో గోపాలం తమ్ముడి దగ్గర కూడా నిజాన్ని మరుగు పర్చాడు.

"కొయ్యరా అన్నయ్యా కొయ్—బ్రహ్మం నీకు రాసిన ఉత్తరాన్ని నే చూడలేదనుకున్నావేంటి—నీ రూంలో చూశా"

"అన్నీ తెలిసే అడుగుతున్నా వన్నమాట. ఐతే చెప్తున్నా విను. బ్రహ్మం నాకేకాదు. శంకర్రావుకీ, విశ్వనాథానికీ, సుందరానికీ, ప్రకాశానికీ కూడా రాశాడు. ఐతే నీకీ విషయ మెందుకు చెప్పలేదా అని ఆలోచిస్తున్నాను."

"మర్చిపోయాడేమో—కానీ మర్చి పోవడాని కవకాశ లేమున్నాయ్—లాటరీలో రెండు లక్ష లొచ్చాయని చెప్పినపుడు వాటినేం చేయదల్చుకున్నాడో చెప్పడం గుర్తుండదూ? ఒకవేళ సరదాగా గానీ రాయలేదుగదా!" చివరి వాక్యాన్ని మెల్లిగా అన్నాడు రాజారావు.

"ఛా— వా డలాంటివాడు మాత్రం కాదని నిశ్చయంగా చెప్పగలను."

రాజారా వెందుకో నవ్వాడు. "నువ్వు మ్యూజిక్ డైరెక్టరు వవుతున్నావనే ఆనంద మన్నయ్యా" అన్నాడు విశదీకరిస్తూ.

"తెలిస్తే తెలిసిందికానీ — నువ్వీ విషయ మింట్లో ఎవరికీ చెప్పకేం—" అనాడు గోపాలం—"చెప్తే నాకూ ప్రమాదమేగా!" అన్నాడు తమ్ముడు.

"నీకేం ప్రమాదం......" అనుమానంగా అడిగాడు గోపాలం.

> షాపులో ఇద్దరు భాగస్వాములూ కూర్చుని ఉన్నారు. ఇంతలో పక్కవీధి షావుకారుగా రొచ్చి "ఎలావుంది వ్యాపారం?" అని అడిగాడు.
>
> "ఏదో ఫరవాలేదులెండి!" అన్నాడు భాగస్వామి ఒకటి. పక్కవీధాయన వెళ్ళిపోయిన తర్వాత భాగస్వామి రెండు కోపంగా అడిగాడు; "నన్ను మోసం చేస్తున్నా వన్నమాట! ఫరవాలేక పోవటం ఎప్పటి నుంచి?"
>
> కె. వి. ఎన్. (చీరాల)

"నీకు ప్రమాదమైతే — నాకు మాత్రం ప్రమాదం కదూ? మన మిద్దరం అన్నా తమ్ముళ్ళం కదురా" గోపాలానికి తెలిసిన ఓ సత్యసత్యాన్ని తెలిపి మళ్ళీ నవ్వాడు రాజారావు.

ఆ నవ్వులో ఏదో వ్యంగ్యం కన్పించింది. గోపాలానికి.

రాజారావు లోపల కెళ్ళిపోయాడు.

అనుమానంగా జేబులో చెయ్యెట్టాడు. లెటరు తన జేబులోనే ఉంది. మరి—నా రూంలో లెటర్ చదివే నన్నాడు వాడు. ఉత్తరం చదవడానికి వాడి కవకాశంలేదు. ఉత్తరం చదవకుండా అందులో విశేషాలు వాడి కెలా తెలుస్తాయి?

ఉత్తరంలో విశేషా లెప్పుడూ ముగ్గురికే తెలుస్తాయ్. ఒకటి రాసిన వాడికి. రెండు చదివిన వాడికి. మూడు చదివినవాడు చెప్పగా విన్నవాడికి.

చివరి రెండింటికే పాజిబులిటీ లేదు. అంచేత....

"తమ్ముడూ—" గట్టిగా పిల్చాడు గోపాలం.

రాజారావు పరుగెత్తుంటూ వచ్చాడు. "ఏం టన్నయ్యా—అంతే గట్టిగా పిల్చావ్!"

"అంతా తెలిసి పోయిందిలే—నాతో వేళాకోళ మాడ్తావుటా ఈ ఉత్తరం రాసింది నువ్వే కదూ— నిజం చెప్పు—" రాజారావు నిశ్చేష్టుడై నిల్చుండిపోయాడు.

"చెప్పరా — నిజం చెప్పు" గోపాలం గద్దించాడు.

రాజారావు తేరుకున్నాడు. "ఏంటన్నయ్యా—అలారుస్తావ్ — అలా ఉత్తరం రాయవలసిన అవసరం నాకేముంది?"

"లేపోతే ఇందులో విశేషాలు నీ కెలా తెలిసాయంటాను."

"నీ రూంలో లెటర్ చదివానని చెప్పేగా!"

గోపాలం నవ్వి — "నా రూంలో లెటరెక్కడిదోయ్ వెర్రి నాగన్నా— అది నా జేబులో ఉంది. అబద్ధమాడినా అందంగా ఆడాలోయ్. సరేకానీ— నిజం చెప్పు......నా రూంలో లెటర్ చదివావని చెప్పావే— అది అబద్ధం కదూ"

రాజారా వడ్డంగా తలూపాడు.

"ఐతే ఈ ఉత్తరంలో విషయం నీకెలా తెలిసింది" గోపాలం కంఠంలో మళ్ళీ కోపం ధ్వనించింది.

"అబద్ధ మెందుకులేగానీ— నాకు బ్రహ్మం చెప్పాడు."

"ఏమిటీ— బ్రహ్మం చెప్పాడా? మరిందాకా ఎందుకు చెప్పలేదూ?"

"సస్పెన్సుకోసం—"

"అన్నయ్యా— అమ్మ భోజనానికి పిలుస్తోంది" చెల్లెలు పిల్చింది.

గోపాలంలో ఉన్న అనుమానాలన్నీ తమ్ముడి జవాబుతో క్షాళనమయి పోయాయ్. సినిమా విషయం నిజమే. అబద్ధమేం కాదు. మాటాడకుండా దొడ్లో కెళ్ళి అనుమానాలతోపాటు, కాళ్ళని కూడా కడిగేసుకుని భోజనానికి నడిచాడు.

గోపాలం భోంచేసి వచ్చేసరికి శంకర్రా వొచ్చి రూంలో ఎదురు చూస్తున్నాడు. "విశ్వనాథం దొడ్లో రిహార్సల్సు వేసుకుందాం రమ్మన్నాడ్రా—"

"సరే పద" చెప్పులు తొడుక్కుని శంకర్రావు ననుసరించాడు గోపాలం.

* * *

క్యాలెండర్లో ఏడు కాగితాలు చిరిగిపోయాయ్. ఎక్కడో దూరాన వినిపిస్తున్న మురళీనాదం నేపథ్య గానంకాగా ఒకటో తేదీనాడు సూర్యు డుదయించాడు. సూర్యుడికంటే ముందుగానే గోపాలం మిత్రబృందమంతా లేచారు.

ఎనిమిదయ్యేసరికి మిత్రబృందమంతా కాలవ గట్టుమీద సమావేశ మయారు. "పదకొండున్నరకి బ్రహ్మం వస్తాడ్రా" అన్నాడు ప్రకాశం.

"వాడు రాసిన ఉత్తరంలోని నిజా నిజాలు ముఖాముఖీ తేల్చేసుకోవచ్చు" అన్నాడు శంకర్రావు.

"ఇంకా నిజా నిజాల విషయం ఆలోచిస్తున్నావా? మా తమ్ముడితో కూడా చెప్పాట్టగా. అంతకుముందు నేను అనుమానించాను గానీ— "

"ఏదేమైనప్పటికీ ఇంక వాదనలనవసరం. వాడు మనమీద నమ్మకముంచి సినిమా తీయదల్చుకున్నాడు. కాబట్టి చిత్రం మనవల్ల ఫెయిల్ కాకుండా ఉండాలి. ఇప్పుడు మనం మన టాలెంట్స్ (Talents) తో వాణ్ణి సంతృప్తి పర్చాలి" అన్నాడు ప్రకాశం.

తర్వాత వాదనలేం జరగలేదు. అంతా ఇళ్ళకు పోయి భోజనాల్చేసి కలిసి స్టేషను కెళ్ళాలని

నిర్ణయించుకున్నారు. అంతటితో అంతా విడి పోయారు.

మిత్రులంతా భోజనాల్చేసి పావు తక్కువ పదకొండింటికి స్టేషన్‌కి బయల్దేరారు. అంతా డ్రస్సుల విషయంలో చాలా శ్రద్ధ తీసుకున్నారు. విశ్వనాథం తెల్లఫాంటుమీద తెల్ల షర్ట్ టక్ చేశాడు. నున్నగా షేవ్ చేసుకున్న గడ్డం కూడా తళతళ లాడ్తోంది. చేతికి వాచీ—నల్లద్దాల రిమ్‌లెస్ కళ్ళ జోడూ, కాళ్ళకి మంచి బూట్సూ. డ్రస్‌లోనూ, నడకలోనూ మహీపాల్‌ని అనుకరించాడు. (ఒకే ఒక తేడా — మహీపాల్‌కి మీస ముండదు) విశ్వనాథం ఆఖరికి రాజనాలలా తయారయ్యాడు.

## స్టంటు సినిమాకథ

గోపాలం పంచెకట్టి లాల్చీ వేశాడు. కాన్పూర్ ఆకు చెప్పుల జోడేసుకున్నాడు. ప్రకాశం లాల్చీ, పైజామా వేశాడు.

సుందరం ఫ్యాంటూ, బుష్‌షర్టూ వేశాడు. నడకలో రేలంగిని ఇమిటేట్ చేస్తూ — వెకిలిగా నవ్వుతూ బయల్దేరాడు.

ఇలా బయల్దేరిన మిత్ర పంచకం స్టేషన్ కెళ్ళేసరికి పదకొండైంది.

రైల్వే స్టేషన్‌ను వీళ్ళకంటె చాలా హడావుడిగా ఉంది. అప్పుడే ఏదో బండి వచ్చి ఆగిందేమో—పోర్టర్ల, కేకలు, అమ్ముకునే వాళ్ళ కేకలూ, ఇంజన్ చప్పుడూ ట్రాలీ బళ్ళ చప్పుళ్ళూ— గుసగుసల రొదలూ—

"అబ్బ— మన కాఫీ హొటలే రైటురా ఈ స్టేషన్‌కంటే" అన్నాడు సుందరం. అది విట్సని గ్రహించక ఎవరూ నవ్వలేదు. అంచేత సుందరం అది విట్సు కాదులే అన్నట్టు గంభీరంగా ఫోజు పెట్టాడు.

"టిప్‌టాప్‌గా వచ్చాను గదా—ఈ అరగంటలోగా ఈ బండ్లో అమ్మాయి లెవరేనా ఉంటే చూసొచ్చేయాల"నుకున్నాడు విశ్వనాథం. విశ్వనాథంలో ఈ భావం తట్టీ తట్టడంతోనే ఎక్కణ్ణించో కిలకిల నవ్వులు విన్పించాయి. దాంతో ఒక్క విశ్వనాథమేకాదు. అందరి దృషి అటుకేసి తిరిగింది.

అది లేడీస్ కంపార్ట్‌మెంట్. సుమారు డజను మంది అమ్మాయి లున్నారు. ఏమేమిటో కబుర్లు చెప్పుకుంటున్నారు. "రెండు కొప్పులు కలిస్తే చాలన్నారు. అలాంటిది డజను జడలు. స్టేషన్ మార్మోగుతోంది." కొప్పులూ, జడలూ అన్న పదాల్ని స్త్రీలకి పర్యాయ పదంగా వాడాడు సుందరం.

మిత్ర బృందమంతా గట్టిగా నవ్వారు. ఆ అమ్మాయిలకంటె గట్టిగా.....వీళ్ళ నవ్వుకు కంగారు పడిందో ఏమో ట్రైన్ కదిలింది. విశ్వనాథం లేడీస్ కంపార్టుమెంటుకి టా టా చెప్పాడు. ట్రైన్ వెళ్ళిపోయింది.


"బ్రహ్మంగాడి బండి కరెక్ట్ టైమే్రనోయ్" శాంకర్రా వానందంగా చెప్పాడు. "రైల్వే వాళ్ళ దృష్టిలో పావుగంట లేటైనా కరెక్ట్ కిందే లెక్క" ప్రకాశం కామెంట్ చేశాడు. శంకర్రావు చప్పబడి పోయాడు. బండి ఐదు నిముషాలు లేటుగా వచ్చింది.

ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటోంచి బ్రహ్మం గుమ్మం దగ్గర నిల్చుని—సుందరానికి కన్పించాడు. "అడుగో బ్రహ్మం!" అన్నాడు సుందరం. మిత్రబృందం అటు పరుగెత్తింది. "గుడ్‌మార్నింగ్ బ్రహ్మం!" ఐదు కంఠాలొక్కసారిగా మార్మోగాయి.

బ్రహ్మం ఆశ్చర్యంగా అందరివంకా చూశాడు. "అరే నా ప్లానంతా తల క్రిందులై పోయిందే— మీ అందరికీ నే వస్తున్నట్లెలా తెలుసు—" మిత్రులంతా ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు. చేతిసంచి తీసుకుని బ్రహ్మం కంపార్టుమెంట్ దిగాడు.

"నువ్వేకదురా—ఈవేళే బయల్దేరి వస్తున్నానని లెటర్ రాశావ్!" అన్నాడు గోపాలం. "నేను లెటర్ రాశానా! మిమ్మల్నందర్నీ హఠాత్తుగా వచ్చి ఆశ్చర్య పర్చాలని నే ప్లానేసుకుంటే లెటర్ రాశానంటారారేమిట్రా!"


# మీకు నిజంగా మంచి టీ కావలెనంటే-కొనండి




కమ్మని రుచిగలిగినది మరియు, ప్రతి ప్యాకెట్ లోనుంచి ఎక్కువ కప్పులు టీ తయారగును ముడిస్ టీ త్రాగండి - సొమ్మును ఆదాచేసుకోండి

"అయితే....." శంక(్రా వేదో అడుగబోయాడు. అవమానమో ఏదో ఆవహించి అతను మిగతా మాటలు మాటాడలేకపోయాడు.

"ఐతే నువ్వు సినిమా తియ్యడం అబద్ధమన్న మాట" అన్నాడు విశ్వనాథం. "ఏమిటీ!" (్రబహ్మం గుడ్లెళ్ళు బెట్టాడు.

"నీకు లాటరీలో రెండు లక్షలు రావడం కూడా అబద్ధమేనా—" గోపాలం రెట్టించాడు. (్రబహ్మం నిశ్చేష్టుడై — అలా నుంచుండి పోయాడు. "అదేమి(్రటా అలా కొయ్యబారి పోయావ్—" భుజంమీద గట్టిగా తట్టాడు (్రపకాశం.

"ఏమి(్రటా—మీరనేవన్నీ నాకేం అర్థం కావడం లేదు" (్రబహ్మం ఈ లోకంలోకి వచ్చాడు. సుందరం ఫాంటు జేబులోకి చెయ్యిననపోనిచ్చి ఓ ఉత్తరం తీసి (్రబహ్మం చేతి కిచ్చాడు. నీలి రంగు కాగితం......ఎ(్రర సిరా అక్షరాలు. (్రబహ్మం ఉత్తరాన్నంతా ఆమూలా(్రగంగా చదివి "ఏమిటీ నే సినిమా తీస్తున్నానా—అందులోనువ్వు కమేడియన్వా?" అన్నాడు.

"అంతేకాదు. గోపాలం మ్యూజిక్ డైరెక్టర్, (్రపకాశం మాటలూ — పాటలూ, శం(్రకరావు విలనూ, విశ్వనాథమేమో హీరో — ఇలాంటివి మొత్తం మాకైదుత్తరాలొచ్చాయ్."

"ఎవరో మనల్ని ఫూల్సుని చేశారు" అన్నాడు (్రబహ్మం.

సుందరాని కేదో జ్ఞాప్తి కొచ్చింది—"ఈవేళ ఏ(్రపిల్ ఫస్టు" అన్నాడు నసుగుతూ.

అది మాట కాదు. పిడుగు.

అంతా నిశ్శబ్దంగా స్టేషన్లోంచి బైటకొచ్చారు. మౌనంగా నడుస్తున్నారు మి(్రతులంతా. అందరి ముఖాలూ మాడిపోయాయ్.

"ఏ(్రపిల్ ఫూల్—గో టు స్కూల్" సిరా బుడ్డి పట్టుకుని స్కూలు పిల్లలు తిరుగుతున్నారు. "ఇంతకీ మనల్ని ఫూల్ చేసిన వాడికి రెండు విషయాలు తెలుసు. నా కాస్తి కలిసిందనీ, నేనీ వూరొకటో తారీఖున వస్తున్నాననీ......"

"ఆ రెండూ తెలిసినవా డెవరై ఉంటాడు....?

"ఇంకెవరు?" (్రపకాశం గర్జించాడు. "వాడే.... వాడు......"

* * *

రాజారావింటి దగ్గర చాలా కులాసాగా ఉన్నాడు. గోపాలం రమ్మన్నప్పటికీ స్టేషన్కి రాలేదు. అన్నయ్య ఇంటికి రాగానే ఎలా ఉంటాడో అని ఆలోచిస్తున్నాడు. ఒకవేళ కోప్పడతాడేమో? ఐనా తనే వాళ్ళని......ఎందుకైనా మంచిది. అన్నయ్యొచ్చేసరికి తనింటి దగ్గరుండకూడదు. కాగితం కలం తీసుకున్నాడు.

"అన్నయ్యకి — "అన్నయ్యా! నిన్ను ఫూల్ని చేద్దామని ఆ లెటర్ రాయలేదు. ఏ(్రపిల్ ఫూల్ చేయడం ఓ సరదాగదా! మన మి(్రతులందర్నీ ఓసారి ఏడ్పించాలని అందరికీ ఆ ఉత్తరాలు (్రబహ్మం పేరుతో నేనే రాశాను. నువ్వా విషయ మీపాటికి (్రగహించేఉంటావ్. ఐతే మరో సంగతి అందరితోపాటు నీకూ ఉత్తరం రాస్తేగానీ వాళ్ళు నమ్మరని అలా రాశాను. అంతకుమించి మరేమీ కాదు. ముఖ్యంగా (్రబహ్మన్ని ఫూల్ చేయడమేనా ఉద్దేశ్యం. సర్దాగా తీసుకుంటావని భావిస్తున్నాను.

రాజారావు."

కాగితం మడిచి చెల్లెల్ని పిలిచి—"చెల్లాయ్! ఎవరికీ చూపించకుండా అన్నయ్య రాగానే ఈ ఉత్తరం యియ్యేం" అన్నాడో పావలా కాసు తీసి. చెల్లాయ్ ముందు పావలా కాసూ, తరవాత కాగితమూ తీసుకుని—"అలాగేలే" అని బళాణీ లకి పరిగెత్తింది. రాజారావు తృప్తిగా నవ్వుకుని వీధిలో కెళ్ళిపోయాడు.....

రాజారావు వెళ్ళిన ఐదు నిముషాలకి గోపాలం మి(్రతబృందంతో సహా ఇంట్లో (్రపవేశించాడు. వెళ్లి రూం తలుపులు తీసాక అంతా చాపమీద కూర్చున్నారు.

"పాపం—చివరిదాకా ఏం తెలీదుగదా: ఎవరేమయ్యేదీ" అన్నాడు (్రపకాశం. "అన్నయ్యా — చిన్నన్నయ్య నీకీ కాగితం ఇమ్మన్నాడు" అంటూ చెల్లాయో ఉత్తరం పట్టుకొచ్చి గోపాలానికి కిచ్చింది. గోపాలం త్వరగా అందుకుని చదివాడు. తరువాత మి(్రతులంతా కూడా చదివారు. (్రబహ్మం పక పకా నవ్వాడు.

"సరేలే—ఎవరు ఫూలయిందీ వాడికే తెలుస్తుంది" అంటూ జేబులోంచి పెన్ తీశాడు. "ఒరేయ్ నీ దగ్గర నీలం పేపర్పేమైనా ఉన్నాయిరా?"

"లేకేం—కావలసినన్నీ ఆవెందుకు?" అన్నాడు గోపాలం.

"ఓ పావు టావు కాగితం ఇలా యియ్యి చెబుతా" నన్నాడు (్రబహ్మం. గోపాలం (్రడాయరు తీసి ఓ టావు కాగితాన్ని తీసి మధ్య కరటావుకి చింపి, మళ్లీ మడిచి పావుటావుకి చింపి (్రబహ్మని కిచ్చాడు.

టేబుల్మీద కాగితాన్ని పెట్టి (్రబహ్మం ఇంక్ విదిపాడు. కింద సిరా ఎ(్రరగా పడింది. "నీలి కాగితం.......ఎ(్రర సిరా" శంక(్రరావు గొణిగాడు.

"అదే—అదే" (్రబహ్మం రాయడం మొదలెట్టాడు.

"(్రపియ మి(్రతుడు రాజారావుకి (్రబహ్మం (్రవాయునది. నాకు ఈమధ్య వారసత్వపు టాస్తి నాలుగు లక్షలు కలిసింది. ఈ డబ్బు నేనేం చేయాలా అని ఆలోచించగా సినిమా తీయాలన్పించింది.

మనమంతా చిన్నప్పట్నించి స్నేహితులం. కళాకారులం. కానీ మనలోని కళ అభివృద్ధి చెందేదెలా? లోకానికి తెలిసేదెలా? అందుకే మనూరి వాళ్లతో సినిమా తీయాలని నిశ్చయించుకున్నాను.

నీకు చిన్నప్పటిన్నుంచీ పెద్ద ఆదర్శాలున్నాయి. నీలో వృద్ధిలోకి రావలసిన దర్శకుడి లక్షణాలు చాలా ఉన్నాయి. హైస్కూల్లో కూడా నాటకాలను నువ్వే డైరెక్టు చేసేవాడివి. నిన్ను డైరెక్టర్గా బుక్ చేస్తున్నాను. కాదనవనే నమ్మకం నాకుంది. సోమవారం 1 వ తేదీన నేను మీ వూరు వస్తాను. ఈ విషయం పెద్దలెవ్వరికీ తెలియనీకు. మన మి(్రతుల్లోనే రహస్యంగా ఉంచేయ్.

ఒకటి మా(్రతం గుర్తుంచుకో. నేను తీయబోయేది స్టంటు చి(్రతం. దాని కాట్టే దర్శక (్రపతిభ అవసరంలేదు. (్రపథమంలో నువ్వంతకు మించి డైరెక్ట్ చేయలేవనే అనుమానంతో స్టంట్ చి(్రత నిర్మాణానికి పూనుకున్నాను. నే వచ్చే లోగా నీ "టాలెంట్స్"కి మెరుగుపెట్టు.

నీ (్రపియమి(్రతుడు
(్రబహ్మం

ఉత్తరం విని అంతా నవ్వారు. ఇది ఎలాగో అలా పోస్టులో వచ్చిందని రాజారావు కందజేయా(్రలా—" అన్నాడు (్రబహ్మం. గోపాలం గట్టిగా "చం(్రదయ్యా" అని పిల్చాడు. పాలేరు చం(్రదయ్య పరుగెత్తుకుంటూ వచ్చాడు. గోపాలం (్రడాయరు తీశాడు. ఇదివరకు (్రబహ్మం పేరుతో తమ్ముడు రాసిన ఉత్తరం తాలూకు కవరందులో ఉంది.



జేబులు జా(్రగత్తబాబు! దొంగిలున్నారు!

ది తానిదివరకు జాగ్రత్తగానే చించాడు. అందులో బ్రహ్మం రాసిన ఉత్తరం పెట్టాడు. జిగురుతో అంటించి వెనకాల ఎడ్రెస్ తన పేరు ముందు కేరాఫ్ అని రాసి పైన తమ్ముడి పేరు రాశాడు.

బ్రహ్మం—"అద్భుతంరా నీ బుర్ర" అంటూ భుజం తట్టాడు.

'చంద్రయ్యా! తమ్ముడు తోటలో ఉంటాడు. బహుశా, నువ్వీ ఉత్తరం పట్టుకెళ్లి ఈ ఉత్తరం వచ్చి చాలా రోజులయిందనీ—అప్పటికింకా వాడు రాకపోవడంవల్ల నాన్నగారు పెట్లో దాచి పెట్టారనీ చెప్పి—అయ్యగారి కిప్పుడు గుర్తు కొచ్చింది. అర్జంటుత్తరమేమో పనిపంపించారని చెప్పు. అర్థమైందా!"

"అర్థమైంది బాబూ!" చంద్రయ్య ఆ లెటర్ తీసుకుని వెళ్లిపోయాడు.

"ఒక ముఖ్య విషయం చెప్పకుండా దాచి నందుకు నన్ను క్షమించండర్రా" అన్నాడు బ్రహ్మం

మిత్రులంతా ఆశ్చర్యంగా బ్రహ్మం వంక చూశారు.

# స్టంటు సినిమాకథ

"నేను సినిమా తీయ దల్చుకున్న మాట నిజమే. అయితే స్టంటు, తీయాలనే ఉద్దేశ్యం మాత్రం కాదు. అనుకోకుండా నా కాస్తి కలిసిన మాట నిజమే. అయితే లాటరీలో మాత్రం కాదు. చిన్నప్పు డనేవాణ్ణిగా. నా దగ్గరే కనక డబ్బుంటే మిమ్మలందర్నీ పెట్టుకుని సినిమా తీస్తానని. ఆ ఐడియా తట్టే సినిమా తీద్దామనుకున్నాను. ఈ విషయమే మీ అందరికీ చెప్పి మిమ్మల్ని ఆశ్చర్య సాగరంలో ముంచాలని వచ్చాను. వచ్చేసరికి ముందే తెలిసిన వాళ్లలా మీరు సినిమా తియడం సంగ తెత్తారు. అందుకే స్టన్నయ్యాను."

శంకర్రావు నవ్వి—"అయితే, నిజంగా సినిమా తీస్తున్నా వన్నమాట!" అన్నాడు. "ఆ! మిమ్మ ల్నేదో సర్‌ప్రైజ్ చేయాలని ఈ ఏప్రిల్ ఫస్టును పెట్టుకున్నాను. పొరబాటున ఈ నేను వస్తున్నట్టు రాజారావుకి చెప్పడంతో నా ప్లానంతా తల్లకిందులై మనమంతా ఏప్రిల్ ఫూల్స్ కావలసి వచ్చింది."

"అదెల్లా? ఏప్రిల్ ఫూల్ రాజారావే అవు తాడు" అన్నాడు సుందరం.

"అవును. మన్ని ఏప్రిల్ ఫూల్ చేయబోయి తనే ఫూలయ్యేడు వాడు" అన్నాడు గోపాలం తమ్ముడి మీద జాలిపడుతూ.

"ఇంకాస్సేపట్లో వాడొస్తాడు. తలుపు తీయండి చెప్తాను" అన్నాడు బ్రహ్మం......

ఓ అరగంట అనంతరం రాజారావు నీరసంగా వచ్చి అన్నయ్య రూం దగ్గరికి వచ్చి తలుపు తట్టాడు తలుపు తీసిన ఇద్దరూ తలుపు పక్కకి తప్పు కున్నారు. రాజారావు కెదురుగా బోర్డు కన్పిం చింది.

"ఏప్రిల్ ఫూల్‌కు స్వాగతము." ★

---

ఖర్చు పెడితేనేం? మూలుగుతున్న మూటలకి సంచ లనం కలుగుతుంది. కూతురికి రాణివాసం కోరు తున్నాడు. అంతటి కోరిక ఎలా తీరుతుంది?

"రామభద్రయ్యగారి సంగతి కనుక్కున్నారా?" అన్నాడు చివరికి తను.

"లేదోయ్! నిన్నా మొన్నా పనులతో తీరికలేక పోలేక పోయాము. ఇవాళ కారేమో గుంటూరు పంపిం చాను. శ్రమ అనుకోకపోతే నువ్వు పోయిరా."

"ఎవరి పని వాళ్ళు చేసుకోవటం శ్రమేవుంది లెండి."

తాడేపల్లి ఎలా వెళ్లాలో తెలుసుకుని తిన్నగా భోజన హోటల్‌కి వచ్చాడు తను. ఉన్నంతలో కాస్త పరిశుభ్రంగా కనిపించిందది. టికెట్ కొనుక్కుని లోపలకు పోబోతుండగా తిరిగి ఆగడ్డపతను కనిపించాడు. అతని చేతిలో పుస్తకం అలాగేఉంది. భోజనంచేసి బైటికి వస్తు న్నాడు. ఎందుకోగాని అత నక్కడ కనిపించటం తనకి నచ్చలేదు. అతను మాత్రం తనని చూడ గానే చిన్నగా నవ్వినట్టు జ్ఞాపకం.

పైకి డాబుసరేగాని, హోటల్లో భోజనం ఏడిసి నట్టుగా ఉంది. ఒంటి గంటైంది గనక భోజనం అంతకన్నా బావుండటానికి వీల్లేదన్న సిద్ధాంతాన్ని సర్వరూ, మేనేజరూ ఇద్దరూ ప్రతిపా దించారు. ఖర్మ అనుకుంటూ బైట పడ్డాడు. తాడేపల్లిపోయి రామభద్రయ్యగారితో మాట్లాడి తిరి గొచ్చేసరికి సాయంత్రం ఏడు దాటిపోయింది. సత్యం కోసం వెయిట్‌చేసి లాభం ఉండదు గనక అవశేషాలు తీర్చుకుని స్టేషన్ చేరుకున్నాడు.

స్పెన్సర్స్‌లో భోజనం అద్భుతంగా ఉంది......

స్టేషన్‌కి రాకముందు సత్యం ఇంటికి పోయి రావలిసింది అనుకున్నాడు చక్రధరరావు. కనీసం సరళ సంగతన్నా వాడితో చెప్పే అవకాశం కలిగేది. ఇప్పటికైనా మించిపోయిందేమీలేదు. ఉత్తరం రాయొచ్చును. సరళ సంగతి తలంపుకు రాంగానే అతనికి కించిత్ గర్వం (!) కలిగింది. తన స్నేహి తుల్లో ఎవరికీ, తనకు తెలిసినంతవరకూ, అంత అందమైన భార్య లేదు.

# తనను గురించిన నిజం

13 వ పేజీ తరువాయి

ఆలోచనల వరుస తెగిపోవటంతో ముందుకు కదిలాడు చక్రధరరావు. అతనికి సరదాగా ఎవరో నన్నా కబుర్లు చెప్పాలనిపించింది. వూరుకాని వూళ్లో ఎవడు కనిపిస్తాడు తెలిసిన వాళ్ళు. కనీసం ఆ గడ్డపతనన్నా కనిపిస్తే......

చక్రధరరావు కళ్లకి ఆ మరుక్షణాన కనిపించిం దతనే. బుక్‌స్టాల్ దగ్గర ఏదో పుస్తకం కొంటు న్నాడతను. అతను తనవేపు చూస్తే తనను పలకరించక మానడు. ఆ తలంపుతో అతని పక్కకు పోయి నుంచుని తానూ కొనేవాడిలాగా పుస్తకాలు చూడసాగాడు. రెండు నిముషాల తర్వాత అతను పుస్తకం తీసుకుని డబ్బులిచ్చేసి ఇతని వంకైనా చూడకుండా వెళ్ళిపోయాడు.

చక్రధరరావుకు ఒళ్ళు మండిపోయింది. కాలర్ పట్టుకుని గూబమీద నాలుగు తగిలించాలనిపిం చింది. ఏమిటతని గర్వం?

చక్రధరరావు స్టాల్ దగ్గర్నుంచి ఇవతలకి వచ్చాడు. ప్లాట్‌ఫారంమీద విపరీతంగా ఉన్నారు జనం. పెట్టెలూ, బెడ్డింగులూ కాక, గిన్నెలూ, కారియర్లతో నిండిపోయి ఉంది అంతాను. అవన్నీ దాటుకుని ముందుకు వచ్చాడు. కాస్తంతదూరంలో హడావిడిగా వెళుతున్న సూట్‌వాలా ఒకడు అతని దృష్టిని ఆకర్షించాడు. అతని ముఖం పూర్తిగా కనిపించక పోయినా, అతనెవరో గుర్తించటానికి ఎంతో సేపు పట్టలేదు. అతను మూర్తి.

మూర్తి తనకి ఇంటర్‌లో క్లాసుమేట్. ఇద్ద రిదీ ఒకటే గ్రూపు. తనకు ఒంటబట్టక చివరికి బి. కాం. లో చేర్పించిన మాథమెటిక్సూ, ఫిజిక్సూ, అతనికి మంచినీళ్ళ ప్రాయంగా ఉండేవి. మనిషి స్వతహాగా అందగాడు. ఆపైన లెక్చరర్లచేత 'బ్రిలియంట్' అనిపించుకున్నవాడు. అతనికీ తనకీ మంచి దోస్తీ ఉండేది. అతనికి తండ్రి లేడు. ఆస్తి కూడా లేదు. కాలేజీలో స్కాలర్ షిప్ రావటానికి, తానూ, తన తండ్రి ద్వారా కొంత సాయం చేశాడు. స్కాలర్‌షిప్‌మీద చదువుకుంటు న్నవాడు, అందగాడు, 'బ్రిలియంట్' అంటే పైకనగూడదుగాని కాలేజీ ఆడపిల్లలకి చాలా మధురమైన అభిప్రాయం ఉంటుంది. అందులో కూడని దేదీ లేదు నిజానికి. పెళ్ళికాని ఆడపిల్లకి మరో పెళ్ళికాని అబ్బాయిమీద అలాంటి అభి ప్రాయం ఉండదన్న గారంటీ కూడా ఏమీ లేదు. ఆ సంగతి ఒప్పుకోవటానికే చిక్కు. ఒప్పు కుంటే కొంప మునిగిపోతుందేమో? ఇంతకీ అతనంటే ఆడపిల్లల్లో చాలామందికి ఇష్టమన్న సంగతి తనకి తెలుసు. అందుకుతాను అసూయ పడలేదు. అతని పక్కన తానుండటం తనకూ కొంత స్థాయి పెరిగిందని ఒప్పుకోవటానికీ, తన కభ్యంతరం లేదు. అలాంటి మూర్తి ఆ తరువాత ఇంటర్ పాసై, ఇంజనీరింగ్‌లో చేరాడు. ఈ పాటికి ఇంజ నీరు అవుండాలి. వాడి వర్తమానస్థితి తెలుసు కోవాలనిపిస్తోంది తనకి.

చక్రధరరావు, మూర్తి వెళ్ళిన దిక్కుగా వెళ్ళి నాలుగు వేపులా చూశాడు. అతను కనుచూపు మేరలో ఎక్కడా కనిపించక పోవటంతో అతనికి నిరాశ కలిగింది. మరి కాస్త దూరంపోయి చూద్దాం అనుకుంటుండగానే మైకులోంచి ఎనౌన్సుమెంటు వినిపించింది. వాల్తేరుబండి కదలబోతుందీ అంటూ.

చక్రధరరావు ఆదరా బాదరాగా వచ్చి కంపార్ట్ మెంట్ ఎక్కాడు. కంపార్ట్‌మెంటులో కూచుని వున్న ఐదారుగురిలోనూ 'అతనూ' కనిపించాడు. పలకరింపుగా అతను చిరునవ్వు నవ్వినా అతనో మాట్లాడటానికి మనస్కరించలేదు చక్రధర రావుకు. తన సీట్లోపోయి కూచుని బైటికి చూడసాగాడు.

బండి కూతపెట్టి కదిలింది. నాలు గడుగులు వేసిందో లేదో రొప్పుకుంటూ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చిపడ్డ మనిషిని చూసి, 'హల్లో' అని కేక పెట్టాడు అతను. బైటికి చూస్తూ కూచున్న చక్రధరరావు ఆ కేకకి ఉలిక్కిపడి ఇవతలికి చూశా డు. మూర్తి!

మూర్తి అతని పక్కకిపోయి కూచుని "ఏమిట